TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




బుధవారం ఫిబ్రవరి 11, 2026 | సంపుటి :01 | సంచిక :26 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## నరవణె పుస్తకం.. ఒక్క కాపీ కూడా పబ్లిష్ కాలేదు: పెంగ్విన్



భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ ఎం.ఎం.నరవణె రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకంపై వివాదం కొనసాగుతోంది. 2లో

## చిన్నారుల మిస్సింగ్ కేసులు.. 'సుప్రీం' కీలక ఆదేశాలు



దిల్లీ: తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా చిన్నారుల అదృశ్యం ఘటనల వెనుక ఏదైనా నెట్‌వర్క్ హస్తం ఉందా? రాష్ట్రస్థాయిలో ఏవైనా ముఠాలు పనిచేస్తున్నాయా? అనేది గుర్తించాలని కేంద్రాన్ని ఆదేశించింది. 2లో

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం



దిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యే వరకు సభకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను పదవి నుంచి తొలగించేలా తీర్మానం ప్రవేశపెట్టేందుకు 2లో

# అర్జున్ టెండూల్కర్ వివాహం

**కుటుంబంతో కలసి ప్రధానిని ఆహ్వానించిన సచిన్**
**రాష్ట్రపతి, రాహుల్, అమిత్ షాలకు కూడా ఆహ్వానం**



క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ పెళ్లికి కుటుంబంతో కలసి ప్రధానిని కలసి ఆహ్వానం అందించారు. తన స్నేహితురాలు సానియా చందోక్‌ను అతడు వివాహం చేసుకోబోతున్నాడు. మార్చి 5న ముంబైలో వీరి పెళ్లి జరగనుంది. ఈ నేపథ్యంలో సచిన్ తన కుటుంబంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మంగళవారం కలిశారు. అర్జున్ టెండూల్కర్-సానియా చందోక్ వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను సచిన్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హోంమంత్రి అమిత్ షా, విపక్ష నేత రాహుల్‌ను కూడా కలసి ఆహ్వానాలను అందచేశారు. ఈ భేటీలో అర్జున్‌తో పాటు సచిన్ భార్య అంజలి, కుమార్తె సారా కూడా పాల్గొన్నారు. ముంబైకి చెందిన వ్యాపారవేత్త రవి ఘయ్ మనవరాలే సానియా. ఆమె కూడా వ్యాపారవేత్తే. ముంబైలో మిస్టర్ పాస్ పెట్ స్పా సంస్థను నడుపుతోంది. చాలా ఏళ్ల నుంచి సచిన్ కుమార్తె సారాతో సానియాకు అనుబంధం ఉంది. దేశవాళీ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్న అర్జున్ టెండూల్కర్ ఇటీవల ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ ద్వారా మారిన సంగతి తెలిసిందే. గోవా తరఫున ఆడుతున్న అర్జున్ ఫాస్ట్ బౌలర్‌గా, లోయర్ ఆర్డర్ బ్యాటర్‌గా రాణిస్తున్నాడు. 2022లో రంజీ ట్రోఫీలో గోవా తరపున అరంగేట్రంలోనే శతకం బాదడం విశేషం. తొలి ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లోనే సెంచరీ సాధించిన తన తండ్రి సచిన్ ఘనతను అర్జున్ తిరిగరాశాడు.

## డిప్యూటీ సీఎం పవన్‌ను కదిలించిన చిన్నారుల దయనీయ పరిస్థితి!




2లో

## వాన్‌పిక్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ



దిల్లీ: వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంకోర్టు లో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసిన అభియోగాలను సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుందని.. దానికి గల కారణాలు చెప్పలేదంటూ వాన్‌పిక్ యాజమాన్యం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో వాన్‌పిక్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిపై విచారణకు నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. 2లో

## అమిత్‌షాతో చంద్రబాబు భేటీ.. రాజధానికి చట్టబద్ధతపై చర్చ!



దిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత వ్యవహారంపై ఆయనతో చర్చించినట్లు సమాచారం. ఇప్పటికే పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో.. దానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిసింది. బడ్జెట్ రెండో దశ సమావేశాల్లో బిల్లు పెట్టాలని అమిత్‌షాను సీఎం కోరినట్లు సమాచారం. 2లో

## బీఆర్ఎస్ నేతలు ఇంకా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారేమో : మంత్రి పొంగులేటి



ఖమ్మం: భారత రాష్ట్ర సమితి నేతలు ఇంకా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతున్నారన్న అనుమానం వస్తోందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. 2లో



# విశాఖ మెట్రోకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

- మెట్రో నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన
- కేంద్ర మంత్రులతో వరుస భేటీలు
- వైజాగ్ మెట్రోకు అనుమతులు మంజూరు
- అమరావతి, పోలవరంపై చర్చలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 (సదా మీకోసం) :**
ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన బిజీగా సాగుతోంది. కేంద్ర మంత్రులతో ఆయన వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. విశాఖ నగరంలో మెట్రో నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయాన్ని ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబుకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ స్వయంగా తెలిపారు. మంగళవారం ఆయనతో చంద్రబాబు నిర్వహించిన సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. వైజాగ్, విజయవాడలలో మెట్రో నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను గతంలోనే కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపింది. ఈ ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం తొలుత వైజాగ్‌లో మెట్రో నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసింది. ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.
2లో

## అసెంబ్లీకి రాకపోవడం ప్రజాతీర్పును అవమానించడమే

- శాసనసభ చర్చలకు వైసీపీ డుమ్మా
- బాధ్యతలు విస్మరించిన జగన్ బృందం
- భూ అక్రమాల భయంతోనే గైర్హాజరు
- కూటమి ప్రభుత్వం చర్చకు సిద్ధం




**మంగళగిరి, ఫిబ్రవరి 10 (సదా మీకోసం) :**
అసెంబ్లీ చర్చలకు దూరంగా ఉండటం ప్రజలిచ్చిన అధికారాన్ని అవమానించడమేనని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. శాసన వ్యవస్థను గౌరవించడం, ప్రజా సమస్యలు ప్రస్తావించడం సభ్యుల కనీస బాధ్యత అన్నారు.

## తప్పుడు గణాంకాలతో హైప్ క్రియేషన్

- గణాంకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే యత్నం
- వాస్తవ పనితీరు మాత్రం ఆశించిన స్థాయిలో లేదు
- ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరును ఎండగట్టిన జగన్



2లో

## మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు: డీజీపీ శివధర్‌రెడ్డి



హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని చెప్పారు. ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను ఎన్నికల బందోబస్తు సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. 2లో



వాన్‌పిక్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

దిల్లీ: వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంకోర్టు లో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసిన అభియోగాలను సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుందని.. దానికి గల కారణాలు చెప్పలేదంటూ వాన్‌పిక్ యాజమాన్యం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో వాన్‌పిక్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.

# సంపాదకీయం

## కేంద్ర బడ్జెట్ కుటిల వ్యూహం

బూర్జువా వర్గానికి అత్యున్నతమైన దివ్యవాణి ఐ.ఎం.ఎఫ్. అటువంటి సంస్థే ఇండియా బడ్జెట్‌లో ప్రకటించిన జిడిపి అంచనాలు నమ్మదగ్గవి కావని ప్రకటించింది. అటువంటప్పుడు బడ్జెట్‌లో పేర్కొన్న వివిధ అంచనాలు, వృద్ధిరేటు సంఖ్యలు, జిడిపి అంచనాలు వగైరాలన్నింటకీ పెద్దగా విలువ లేదు. నిజానికి, అనేక రకాల పన్నులను ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ప్రకటించింది. వాటి ద్వారా ప్రభుత్వానికి వచ్చే అదనపు ఆదాయం ఎంత ఉండనుంది? అన్నది గాని, లేకపోతే తగ్గిపోయే ఆదాయం ఎంత అన్నది గాని అంచనాల్లో ఇవ్వనేలేదు. అయినప్పటికీ, బడ్జెట్ అంకెల్ని బట్టి దాని వ్యూహం ఏ దిశగా ఉండబోతోంది అన్నది చెప్పవచ్చు. ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ ఉన్న స్థితిలో ఈ బడ్జెట్ వెనుక ఉన్న వ్యూహం పూర్తిగా కుటిలత్వంతో కూడుకుని వుంది.

ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న అత్యంత ప్రధాన సమస్యలు ఇలా ఉన్నాయి: గత వందేళ్ళ కాలంలో ఎన్నడూ చూడనంత తీవ్ర స్థాయిలో దేశంలో ఆర్థిక అసమానతలు కొట్టవచ్చినట్టు పెరిగిపోయాయి. ప్రణాళికా సంఘం తన తొలి సంవత్సరాల్లో పేదరికం ఉన్నట్టు నిర్ధారించడానికి ఎంపిక చేసిన ప్రమాణాల మేరకు (తలసరి ఆహారంలో ఎన్ని కేలరీల శక్తి కనీసం ఉండాలన్న ప్రమాణం) చూసినప్పుడు పూర్తి పేదరికంలోకి దిగజారిపోతున్నవారి సంఖ్య భారీగా పెరిగిపోతోంది. దేశంలోని విద్యావంతులైన యువజనుల్ని పట్టి పీడిస్తున్న నిరుద్యోగం చాలా తీవ్ర స్థాయికి చేరింది.

ఈ సమస్యలన్నింటికీ ఒక ఉమ్మడి పరిష్కారం ఉంది. సామాన్య ప్రజల కొనుగోలుశక్తిని భారీగా పెంచడమే ఆ పరిష్కారం. ద్రవ్య లోటు పెరగకుండా, ఈ విధంగా ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి కావలసిన ధనాన్ని సమీకరించాలంటే సంపన్నుల మీద అదనంగా పన్నులు వేయడమే మార్గం. ఇలా సమీకరించిన ధనం ప్రజలకు అందిస్తే అప్పుడు దేశం మొత్తం మీద డిమాండ్ పెరుగు తుంది. ఎక్కువగా ఉపాధి కల్పనకు దారి తీసే వస్తూత్పత్తికి అది దోహదం చేస్తుంది. పేదరికం నుండి విముక్తి కూడా దొరుకుతుంది. ఆర్థిక అసమానతలు కూడా ఒకమేరకు తగ్గుతాయి. సరిగ్గా దీనికి పూర్తి వ్యతిరేక దిశ తీసుకోవడంలోనే ఈ బడ్జెట్ కుటిలత్వం వెల్లడౌతోంది. జిడిపి లో పన్నుల ద్వారా లభించే ఆదాయం శాతం పెరగాల్సింది పోయి తగ్గుముఖం పట్టింది. 2023-24లో, 2024-25లో ఇది11.5 శాతం ఉండేది. 2025-26 (సవరించిన అంచనాలు)లో 11.4కి తగ్గింది. 2026-27లో 11.2కి మరింత తగ్గింది. దీనికి తోడు ద్రవ్య లోటు 2024-25లో 4.8 శాతం, 2025-26 (సవరించిన అంచనాలు)లో 4.4 శాతం, 2026-27లో 4.3 శాతం ఉంది. అందుచేత మొత్తం ప్రభుత్వ వ్యయం కుదించబడింది. అటు సంపన్నుల మీద పన్నులు పెంచడానికి కాని, ఇటు ద్రవ్యలోటును పెంచడానికి కాని ప్రభుత్వం సిద్ధం కాలేదు. అదే పెట్టుబడి వ్యయాన్ని చూస్తే 2024-25 లో అది జిడిపిలో 4.0 శాతం ఉండేది. 2025-26 (సవరించిన అంచనాలు)లో 3.9 శాతంగా ఉంది. 2026-27కి అది 4.4 శాతానికి పెరిగింది.

అయితే ఈ పెట్టుబడి వ్యయం పెరుగుదల కూడా ఒక భ్రమే. కేంద్ర ప్రభుత్వం స్వయంగా చేపట్టే పెట్టుబడి వ్యయం 2023-24లో, 2024-25లో 3.2 శాతం, 2025-26 (సవరించిన అంచనాలు)లో 3.1 శాతం ఉంటే ఇప్పుడు 2026-27 లో కూడా 3.1 శాతమే ఉండనుంది. మరి పెరగనున్నది ఏమిటి? పెట్టుబడి ఆస్తులు (కాపిటల్ ఎసెట్స్) పెంచుకోడానికి సహాయంగా ఇచ్చే గ్రాంట్-ఇన్-ఎయిడ్ 0.8 శాతం నుండి 2026-27లో 1.3 శాతానికి పెరగనుంది. అయితే ఇందులో ఉపాధి హామీ పథకం కింద ఇచ్చేది కూడా కలిసి వుంది. ఇప్పుడు ఆ పథకం కింద చేసే ఖర్చులో రాష్ట్రాల వాటా పెరిగింది. గతంలో కేంద్రం వాటా 90, రాష్ట్రాల వాటా 10 శాతం గా ఉండేది. ఇప్పుడు అది 60:40గా మారింది. ఇందులో రాష్ట్రాలు గనుక తమ వంతు ఖర్చుకు కావలసిన నిధులను సమీకరించుకోలేకపోతే అప్పుడు కేంద్రం తన వంతు ఖర్చు చేయనక్కరలేదు. ఇప్పటికే నిధుల లేమితో తిప్పలు పడుతున్న రాష్ట్రాలు ఏ మేరకు పెరిగిన ఈ అదనపు భారాన్ని మోయగలవన్నది ప్రశ్నార్థకమే. పైగా అనుకున్న విధంగా ఈ ఉపాధిహామీ పథకం కింద నిధులు ఖర్చు కాకపోడానికి బాధ్యతను రాష్ట్రాల పైకి కేంద్రం నెట్టివేసి తప్పించుకోవచ్చు. పోనీ ఈ విధంగా 90:10 నిష్పత్తిని 60:40గా మార్చేటప్పుడు రాష్ట్రాలను ఆ నిర్ణయంలో భాగస్వాముల్ని చేసిందా అంటే కేంద్రం ఆపని చేయనేలేదు. కాని వైఫల్యానికి మాత్రం ఆ రాష్ట్రాల్నే బాధ్యులుగా చేయబోతోంది. "సహకార సమాఖ్య తత్వం" అంటే అర్థం ఇదేనేమో మరి!

కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల వనరుల విషయంలో, వాటి బాధ్యతల విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసేసుకుంటూ, కొన్ని రాష్ట్రాలపట్ల పక్షపాతాన్ని ప్రదర్శిస్తూ ఇబ్బందులకు గురి చేస్తోంది. కేంద్రం పక్షపాతాన్ని చూపించేది బిజెపి-పాలిత రాష్ట్రాలకు అనుకూలంగానని వేరే చెప్పనక్కరలేదు. బిజెపి-యేతర పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాల పని తీరు సక్రమంగా లేదంటూ వాటికి నిధుల కోత పెడుతోంది. వై.వి.రెడ్డి అధ్యక్షతన నడిచిన 14వ ఫైనాన్స్ కమిషన్ రాష్ట్రాల వాటాను 2020 నాటికల్లా 32 నుండి 42 శాతానికి పెంచాలని సిఫార్సు చేసింది. కాని కేంద్ర ప్రభుత్వం పన్నులు పెంచడానికి సిద్ధపడలేదు. ఒకవేళ పెంచితే అందులో రాష్ట్రాలకు వాటా పంచవలసి వుంటుంది. దానికి బదులు సెస్ లు, సర్‌చార్జిలు విధించడానికి పూనుకుంది. వాటిని రాష్ట్రాలతో పంచుకోవాలన్న నియమం లేదు. అందుకే రాష్ట్రాలకు ఎగనామం పెట్టడానికి ఈ ఎత్తుగడ పన్నింది. మొత్తం కలిపి చూస్తే ఇప్పుడు పన్నులు, సెస్‌లు, సర్‌చార్జిలు వసూలైన దానిలో రాష్ట్రాల వాటా 34 శాతానికి మించి లేదు. ఆ విధంగా ఆర్థిక వనరుల కేంద్రీకరణ పెరిగింది.

ఇలా మోసపూరితంగా వ్యవహరించినా, కేంద్రం చేసే వ్యయం పెరుగుతోందా అంటే అదీ లేదు. అది స్థిరంగానే ఉంది తప్ప పెరగడం లేదు. ఈ సారి గ్రాంట్-ఇన్ ఎయిడ్‌గా రాష్ట్రాలకు ఇచ్చేది ఉపాధి హామీ పథకంలోని మార్పుల కారణంగా బడ్జెట్‌లో చూపించిన మేరకు పెరగకపోవచ్చు. అదే జరిగితే ఈ ఏడాదీ ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల ఉండబోదు. ఆ విధంగా ఈ బడ్జెట్ మన దేశ ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న మూడు ప్రధాన సమస్యలకూ పరిష్కారం చూపగల శక్తిని ప్రదర్శించలేదు. మొత్తంగా చూస్తే కేంద్ర ప్రభుత్వ వ్యయం ఉపాధి కల్పనకు దోహదం చేసేదిగా లేదు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీలను భర్తీ చేయడానికి ఖర్చు చేసే బదులు, భవనాలు నిర్మించడానికి ఖర్చు చేస్తే ఉపాధి పెరుగుదలకు అది ఎలా తోడ్పడుతుంది? ప్రభుత్వ వైద్య వ్యవస్థలో ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఖర్చు చేస్తే అటువంటి ప్రత్యక్ష ఉపాధి కల్పన వలన ఆర్థిక వ్యవస్థలో బహుళ దొంతరల్లో వృద్ధి నమోదయ్యే వీలుంటుంది.

కాని బడ్జెట్‌లో ప్రతిపాదనలు నిరుద్యోగాన్ని అరికట్టే దిశగా లేవు. పైగా పెంచే దిశగా ఉన్నాయి. ప్రైవేటు రంగానికి పన్ను రాయితీలు పెంచారు. ఇక పెట్టుబడులను ఆకర్షించే పేరుతో బహుళజాతి కంపెనీలకు సైతం రాయితీలు కల్పించారు. మరోపక్క ప్రత్యక్ష ఉద్యోగాల కల్పన కోసం కాకుండా మౌలిక వసతుల కల్పనకు కేటాయింపులు పెంచారు. ప్రత్యక్షంగా ఉద్యోగాల కల్పనకు కేటాయించి వుంటే, ప్రజలకు నేరుగా బదలాయించి వుంటే దాని ప్రభావం వేరేగా ఉంటుంది.ప్రైవేటు రంగానికి ఎన్ని రాయితీలు ఇచ్చినా అక్కడి నుంచి పెట్టుబడులు పెరగవని, మార్కెట్‌లో డిమాండ్ పెరిగినప్పుడే ప్రైవేట్ పెట్టుబడులు పెరుగుతాయని ఈ ప్రభుత్వానికి తెలిసినట్టు లేదు. గత బడ్జెట్లలో కూడా ఇదే విధంగా పన్ను రాయితీలు ప్రైవేట్ రంగానికి కల్పించారు. 2019లో అయితే భారీగా రాయితీలు ఇచ్చారు. కాని పెట్టు బడులు మాత్రం మందకొడిగానే ఉంటూ వచ్చాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తంగానే మందగించింది. దానితోబాటు పెట్టుబడులు కూడా మందగించాయి. ఇటువంటి సమయంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మన దేశంలోకి ప్రవహించేస్తాయని, అందుకే బహుళజాతి సంస్థలకు పన్నులు తగ్గించేస్తాం అని చెప్పడం బొత్తిగా అర్థం లేనిది. పైగా ఒకపక్క తన దేశం నుండి పెట్టుబడులు బైటకు పోకుండా నిరోధించడానికి ట్రంప్ సుంకాలను తెగ పెంచేస్తున్న సమయంలో ఈ వాదన ఏమాత్రమూ చెల్లేది

## బీఆర్ఎస్ నేతలు ఇంకా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారేమో: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి
ఖమ్మం జిల్లా ఎదులాపురం పురపాలక ఎన్నికలపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడిన విషయాలు బయటకు లీక్ కావడంపై మంత్రి పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులతో మాట్లాడిన మాటలు ఎలా విన్నారో పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తామని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## విశాఖ మెట్రోకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై వారితో కూలంకుషంగా చర్చించారు. పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించిన పురోగతిని కేంద్రానికి వివరించారు. కేంద్ర మంత్రులతో భేటీల నిమిత్తం చంద్రబాబు సోమవారం సాయంత్రం గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీకి వెళ్లారు.

## అసెంబ్లీకి రాకపోవడం ప్రజాతీర్పును అవమానించడమే

మొదటి పేజీ తరువాయి
వైసీపీ గత నాలుగు సమావేశాలకు డుమ్మా కొట్టి బాధ్యతలను విస్మరించిందని విమర్శించారు. సభలో పేపర్లు చించి వేయడం, అరాచకంగా ప్రవర్తించడం జగన్మోహన్ రెడ్డికి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. 19 నెలలుగా సభ్యులుగా బాధ్యత నిర్వర్తించని వారికి సభలో కొనసాగే నైతిక అర్హత లేదన్నారు.

చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏ అంశంపైనైనా చర్చకు సిద్ధంగా ఉందని, వైసీపీ నేతలు ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. 151 నుంచి 11 సీట్లకు పడిపోయినా వైసీపీకి బుద్ధి రాలేదన్నారు. బడ్జెట్ సమావేశాలు కీలకమైనవని, వీటిని కాలదన్నడం ప్రజలను వంచించడమేనని పేర్కొన్నారు. గత పాలనలో 22-ఏను ఆయుధంగా వాడుకుని రైతు భూములను వేధించారని, జగన్ సొంత హెలీప్యాడ్ కోసం రైతు భూమిని లాక్కున్నారని ఆరోపించారు. ఐదేళ్లలో జరిగిన భూ అక్రమాలు బయటపడతాయనే భయంతోనే జగన్ సభకు ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా బుద్ధి మార్చుకుని సభకు రావాలని కాల్వ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.


## తప్పుడు గణాంకాలతో హైప్ క్రియేషన్

మొదటి పేజీ తరువాయి
హైప్ ఎక్కువ.. పనితీరు తక్కువ అంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వానికి హైప్ తప్ప పనితీరు లేదని ఆరోపిస్తూ, ఆర్థిక గణాంకాల పేరిట ప్రజలను మభ్యపెడుతున్నారని ఎక్స్ వేదికగా గణాంకాలు బయటపెట్టారు.. చంద్రబాబు విజన్ గురించి పెద్దగా ప్రచారం చేస్తున్నప్పటికీ, వాస్తవ పనితీరు మాత్రం ఆశించిన స్థాయిలో లేదని జగన్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మందగమనంలో ఉందని చెబుతూ, కృత్రిమ గణాంకాలతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందన్న భ్రమను ప్రభుత్వం సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.75 శాతంగా, జాతీయ వృద్ధి 9.8 శాతంగా ఉందని ప్రకటించిందని జగన్ గుర్తు చేశారు. అలాగే 2025-26లో రాష్ట్ర వృద్ధి 10.75 శాతం, జాతీయ వృద్ధి 8 శాతం మాత్రమేనని అంచనా వేస్తోందని తెలిపారు. 2023-24, 2024-25 రెండేళ్ల కాలానికి కలిపి రాష్ట్ర జిఎస్‌డి సిఎడిఆర్ 11.09 శాతమని ప్రభుత్వం చెబుతోందని, దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉందన్న ప్రచారం జరుగుతోందని అన్నారు. అయితే ఈ గణాంకాలు ఏ స్వతంత్ర సంస్థ విడుదల చేసినవి కావని, పూర్తిగా చంద్రబాబు కార్యాలయం తయారు చేసినవేనని జగన్ ఆరోపించారు. నిజంగా రాష్ట్ర ఆర్థిక వృద్ధి అంతగా ఉంటే, అదే స్థాయిలో ప్రభుత్వ ఆదాయాలు కూడా పెరగాలని స్పష్టం చేశారు.

అంఉ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, గత రెండేళ్లలో రాష్ట్ర పన్ను ఆదాయాల వృద్ధి అంఉఖీ కేవలం 1.97 శాతం మాత్రమేనని జగన్ తెలిపారు. 11.09 శాతం ఉ÷ూఆఖ వృద్ధి చూపుతూ, పన్ను ఆదాయాలు కేవలం 1.97 శాతం మాత్రమే పెరగడం ఆర్థిక నిపుణులను ఆశ్చర్యానికి గురిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఇది కృత్రిమ గణాంకాల వల్లే సాధ్యమని విమర్శించారు జగన్.. ఈ ఆర్థిక సంవత్సరపు తొలి 9 నెలల గణాంకాలను అంఉ 23 రాష్ట్రాలకు విడుదల చేయగా, పన్ను ఆదాయాల వృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ 22వ స్థానంలో నిలిచిందని చెప్పారు. అంటే కింద నుంచి రెండో స్థానంలో ఉందని వివరించారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ స్థూల పన్ను ఆదాయాలు 9.64 శాతం పెరిగితే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 1.97 శాతం మాత్రమే పెరిగాయని పేర్కొన్నారు. అయితే, ఇలాంటి పరిస్థితుల్లోనూ రాష్ట్ర ఆర్థిక పనితీరు కేంద్రాన్ని మించిందని ప్రభుత్వం చెప్పడం వాస్తవాలకు విరుద్ధమని వైఎస్ జగన్ విమర్శించారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్న అంశాలు ప్రభుత్వ అప్పులు, అవినీతి, రాజకీయ కక్ష సాధింపు, తప్పుడు ప్రచారం మాత్రమేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు: డీజీపీ శివధర్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి
"ఎన్నికల నేపథ్యంలో 1,183 లైసెన్స్‌డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. 4,318 మందిని బైండోవర్ చేశాం. 398 నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేశాం. 4 రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 55 చెక్‌పోస్టులు ఉన్నాయి. 181 ఫ్లయింగ్ స్క్వాడ్స్ సిద్ధం చేశాం. ఇప్పటివరకు రూ.3.09 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 142 కేసులు నమోదు చేశాం.మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మహాదేవప్ప ఆత్మహత్య లేఖ రాయలేదని తెలిసింది. ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం ఎలా జరిగిందనేది విచారణ చేస్తున్నాం. ఏసీబీ కేసు 2015లో ఉన్న ఆధారాలు కోర్టుకు ఇచ్చాం. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా అన్నీ పరిశీలించి నివేదికలు ఇచ్చాం. సాంకేతిక నిపుణులతో డేటాను రిట్రీవ్ చేస్తున్నాం" అని డీజీపీ తెలిపారు.




## నరవణె పుస్తకం.. ఒక్క కాపీ కూడా పబ్లిష్ కాలేదు: పెంగ్విన్

మొదటి పేజీ తరువాయి
ఈ బుక్ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంపై ఇప్పటికే కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా స్పందించింది. నరవణె పుస్తకం ఒక్క కాపీ కూడా ఇంకా ప్రచురితం కాలేదని వెల్లడించింది. అనధికారిక కాపీలు మాత్రమే ప్రచారంలో ఉన్నాయని తెలిపింది."నరవణె రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం ప్రచురణ హక్కులు కేవలం మాకు మాత్రమే ప్రత్యేకంగా ఉన్నాయి. ఈ బుక్‌ను ఇప్పటివరకు మేం ప్రింట్ చేయలేదు. డిజిటల్ ఫార్మాట్‌లోనూ అందుబాటులో లేదు. దీన్ని ఏ రూపంలోనూ మేం పంపిణీ చేయలేదు. బహిర్గతపర్చలేదు. ప్రస్తుతం ఈ బుక్ ప్రింట్, డిజిటల్, పీడీఎఫ్ రూపంలో పంపిణీలో ఉంటే గనుక.. అది పూర్తిగా మా సంస్థ కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుంది. వాటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి. దీనిపై మేం న్యాయపరంగా చర్యలు తీసుకుంటున్నాం" అని పెంగ్విన్ స్పష్టం చేసింది.

సామాజిక మాధ్యమాల్లో నరవణె పుస్తకం

ఈ పుస్తకం సోషల్ మీడియా వేదికలు, ఆన్‌లైన్ వార్తాసంస్థల ద్వారా ప్రచారంలో ఉండటాన్ని తీవ్రంగా పరిగణించిన దిల్లీ పోలీసులు సోమవారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రచురణకు ముందు రూపొందించిన పీడీఎఫ్ ప్రతి కొన్ని వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉందని తెలిసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే పెంగ్విన్ సంస్థ దీనిపై స్పష్టతనిచ్చింది.

చైనా దళాలతో భారత బలగాల ఘర్షణకు సంబంధించి వివాదాస్పద విషయాలను ప్రస్తావిస్తూ నరవణె రాసిన ఈ పుస్తకానికి రక్షణ మంత్రిత్వశాఖ నుంచి ప్రచురణ అనుమతి లభించలేదు. అయినప్పటికీ దీన్ని ఇటీవల ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభకు తీసుకురావడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పుస్తకాన్ని ప్రధానికి అందిస్తానంటూ రాహుల్ పేర్కొనడం సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగించింది.

## చిన్నారుల మిస్సింగ్ కేసులు.. 'సుప్రీం' కీలక ఆదేశాలు

మొదటి పేజీ తరువాయి
ఈ ఘటనల వెనుక ఏదైనా ప్యాట్రన్ ఉందా? లేదా యాదృచ్ఛికంగా జరిగాయా? అనేది నిర్ధరించాలని సూచించింది. కిడ్నాపర్ల నుంచి రక్షించిన పిల్లలను ఇంటర్వ్యూ చేసి, వాటి వెనుక ఎటువంటి ముఠాలు ఉన్నాయో తెలుసుకోవాలని పేర్కొంది. ఈమేరకు అన్ని రాష్ట్రాల నుంచి డేటాను సేకరించాలని చెప్పింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేసింది.కాగా కొన్ని రాష్ట్రాలు తప్పిపోయిన పిల్లల సమాచారం ఇస్తున్నాయని.. మరికొన్ని రాష్ట్రాలు మాత్రం ఈ డేటాను పంచుకోవడానికి నిరాకరిస్తున్నాయని కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ.. అవసరమైతే సమాచారాన్ని అందించని రాష్ట్రాల విషయంలో కఠిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. ఈ విషయంలో కేంద్రానికి సహకరించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సమాచారాన్ని సేకరించడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన అధికారిని నియమించాలని సూచించింది. అదృశ్యమైన పిల్లల కేసులను పర్యవేక్షించడానికి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న పోర్టల్ లో అన్ని రాష్ట్రాల మిస్సింగ్ వివరాలను అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించింది.

## లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి
లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు.

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో మాట్లాడేందుకు విపక్ష నేత రాహుల్‌గాంధీ కి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీంతోపాటు ఎనిమిది మంది సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన భాజపా ఎంపీపైనా చర్యలు చేపట్టలేదని అసంతృప్తి వ్యక్తి చేస్తోంది. ఈ నేపథ్యంలోనే అవిశ్వాస తీర్మానాన్ని తెరపైకి తెచ్చాయి.

## డిప్యూటీ సీఎం పవన్‌ను కదిలించిన చిన్నారుల దయనీయ పరిస్థితి!

మొదటి పేజీ తరువాయి
అమరావతి: తల్లిదండ్రులు లేరని.. తమను ఆదుకోవాలని ఇద్దరు చిన్నారులు చేసిన విజ్ఞప్తి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్(ఘుఖుఅ ఖుశ్రీఖుఅ)ను కదిలించింది. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన సత్య, చంటి.. రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు. ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్నామని.. తమను ఆదుకోవాలని పవన్‌కు సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. వీడియో ద్వారా చిన్నారుల వేదన తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు.ఇద్దరు చిన్నారులకు ప్రతి నెలా రూ.5 వేల చొప్పున రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఏ ఆధారం లేని వారికి తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్లో చేర్పించాలన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో 42మంది అనాథ పిల్లలకు పవన్ కల్యాణ్ వేతనం నుంచి ఒక్కొక్కరికి ప్రతి నెలా రూ.5వేల చొప్పున అందిస్తున్నారు. తాజాగా మరో ఇద్దరు చిన్నారుల బాధ్యతను స్వీకరించారు. ఇటీవలే నెల్లూరు జిల్లాకు చెందిన స్కూల్ పిల్లలు రోడ్డు కావాలని వీడియో పోస్ట్ చేయగా.. డిప్యూటీ సీఎం స్పందించి రోడ్డు మంజూరు చేసిన విషయం తెలిసిందే.

## అమిత్‌షాతో చంద్రబాబు భేటీ.. రాజధానికి చట్టబద్ధతపై చర్చ!

మొదటి పేజీ తరువాయి
దీంతో పాటు రాష్ట్రానికి చెందిన మరికొన్ని అంశాలపైనా కేంద్ర హోంమంత్రితో సీఎం చంద్రబాబు చర్చించినట్లు తెలుస్తోంది.



నిర్మలా సీతారామన్‌తో సమావేశం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, వివిధ ప్రాజెక్టులకు అనుమతులు తదితర అంశాలపై ఆమెతో చర్చించారు. సీఎం వెంట రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఎంపీలు ఉన్నారు.

# వలవల నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణారావు



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కెపిహెచ్బి కాలనీకి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వలవల నాయుడుకి కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వలవల నాయుడుని శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, పులి మురళి, సాయి, పాతూరి గోపి, రాజేష్, పంతులు, బాలాజీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కు అభినందనల వెల్లువ...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అల్విన్ కాలనీ డివిజన్ లో రెండు సార్లు కార్పొరేటర్ గా గెలిచి డివిజన్ ను ఎన్నో రకాలుగా అభివృద్ధి చేసి, ప్రజల మన్ననలు పొందిన కార్పొరేటర్ గా పేరు తెచ్చుకున్న ప్రజా నాయకుడు దొడ్ల వెంకటేష్ గౌడ్ పదవి కాలం మంగళవారంతో పూర్తవుతున్న సందర్భంగా పలువురు నాయకులు కార్పొరేటర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం, ముచ్చటగా మూడోవసారి కూడా కార్పొరేటర్ గా గెలవాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల మాట్లాడుతూ శేర్లింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ ఆశీర్వాదంతో అల్విన్ కాలనీ డివిజన్ ను 450 కోట్ల పైచిలుక నిధులతో అభివృద్ధి చేశామని ఒకప్పుడు స్లంగా ఉండే డివిజన్ అంతా ఇప్పుడు ఎంతగానో అభివృద్ధి చెంది



ఆధునిక అంగులతో కళకళలాడుతుందని తెలియజేశారు. డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్యం, మంచి నీరు వంటి అన్ని రకాల మౌలిక సదుపాయాలు అందించి అభివృద్ధి చేశామని గుర్తుచేసారు. చిన్న చిన్న వర్షాలకే ముంపుకు గురైయే ఎల్లమ్మబండ ధరణి నగర్ వంటి కాలనీలకు వరదనీరు రాకుండా పరికి చెరువు నాలకు రిటైనింగ్ వాల్ నిర్మించి శాశ్వత పరిష్కారం చూపామని తెలిపారు. గ్రేవీ యార్డు, వీధి దీపాలు, చెరువులు సంరక్షణ, రోడ్డు విస్తరణ వంటి అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమని అన్నారు. పేద ప్రజలు ఎక్కువగా ఉన్న డివిజన్లో పార్టీలతో సంబంధం లేకుండా ఎవరు చనిపోయిన వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించామని గుర్తు చేసారు. రెండుసార్లు కార్పొరేటర్ గా గెలపించి తన వెంటే ఉన్న అల్విన్ కాలనీ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# సెవెన్ హిల్స్ కాలనీలో కూరగాయల మార్కెట్ను పరిశీలించిన ఉప కమిషనర్ ...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ సెవెన్ హిల్స్ కాలనీలో ప్రతి సోమవారం నిర్వహించబడుతున్న వారపు కూరగాయల మార్కెట్ను ఆల్విన్ కాలనీ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి మంగళవారం పరిశీలించారు. మార్కెట్ నిర్వహణ కారణంగా ప్రతివారం పెద్ద మొత్తంలో కూరగాయల వ్యర్థాలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో, వాటి సక్రమ నిర్వహణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. వచ్చే వారం నుంచి రాత్రి వేళల్లో కూరగాయల వ్యర్థాలను సేకరించే విధంగా ఒక సాట్ ఆటోను కేటాయించాలని నిర్ణయించి, సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తద్వారా మార్కెట్ పరిసరాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదే సమయంలో ఆల్విన్ కాలనీ డివిజన్ జయానగర్లోని ట్రాన్స్ఫార్మర్ సమీపంలో పేరుకుపోయిన చెత్తపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. డీఈ (ఎస్డబ్ల్యూఎం), ఏఈ (ఎస్డబ్ల్యూఎం)లతో కలిసి అక్కడి వ్యర్థాలను పూర్తిగా తొలగించి, పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రం చేయించారు. ఈ చర్యలతో స్థానిక కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# చంద్రబాబు తప్పుడు వ్యాఖ్యలతో దెబ్బతిన్న భక్తుల మనోభావాలు: మాజీ ఎమ్మెల్యే సత్తి

– లడ్డూలో ఎటువంటి కల్తీ లేదని క్లీన్ చిట్

**భారతీయ వెలుగు తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి)**
తిరుమల లడ్డూ ప్రసాదం లో జంతువుల కొవ్వు, పంది కొవ్వు, గొడ్డుమాంసం కలిసిందని సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మంగళవారం అనపర్తి వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు ప్రచారం తో తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రతిష్ట, కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలు ఎన్ డి ఆర్ఐ, ఎన్ డిడి బి ల్యాబ్ లు లడ్డూ ప్రసాదం లో ఎటువంటి కొవ్వు, గొడ్డుమాంసం కలవలేదని నిర్ధారణ




చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నిజాలు వెలుగులోకి వచ్చిన తర్వాత కూడా దుష్ట ప్రచారం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఎంతో పవిత్రమైన లడ్డూ పై కల్తీ అంటూ ఆరోపణలు చేయడం తగదని అన్నారు. సుప్రీమ్ కోర్టు ఆదేశాలతో ఏర్పాటైన సిబిఐ చిట్ ఎటువంటి కల్తీ క్లీన్ చిట్ ఇచ్చిందని మాజీ ఎమ్మెల్యే సత్తి చెప్పారు. తాను చేసిన వ్యాఖ్యలు నిజం కాకపోవడంతో చంద్రబాబు "బాత్ రూమ్"లకు వాడే కెమికల్స్ వాడారంటూ మరోసారి నిరాధార వ్యాఖ్యలు చేయడం పట్ల మాజీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకియ లబ్ది కోసం దేవుడు, ప్రసాదాన్ని వాడుకోవడం మహాపాపమని విశ్వాసం రాజకీయ సాధనంగా మారకూడదని మాజీ ఎమ్మెల్యే సత్తి పేర్కొన్నారు. ద్రాక్షరామంలో శివలింగ ఛేదన ఘటన, విజయవాడ లో దేవాలయాలు కూల్చివేత సింహాచలం ప్రసాదం లో నత్త అన్నవరం ప్రసాదం లో ఎలుకలు వంటి సంఘటనలు చంద్రబాబు పాలనలో జరిగాయని అవి బయటపడకుండా బెదిరింపులకు దిగింది వాస్తవం కాదా అని మాజీ ఎమ్మెల్యే సత్తి ప్రశ్నించారు. తాను చేసిన తప్పుని అంగీకరించి ప్రజలు శ్రీ వారి భక్తులకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), నల్లమిల్లి మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి, కొండేటి భీమేష్, ఇంకా పలువురు నేతలు ఉన్నారు.

# నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కి అభినందనలు తెలిపిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
జిహెచ్ఎంసి ప్రస్తుత పాలకమండలి పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా 5 సంవత్సరాలు విజయవంతంగా పదవి బాధ్యతలు పూర్తిచేసిచేసుకున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లను జిహెచ్ఎంసి ప్రధానకార్యాలయంలో పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# ఆల్విన్ కాలనీకి విముక్తి.. అభివృద్ధికి కొత్త ఊపిరి...!

» బల్కంపేట ఎల్లమ్మకు మొక్కులు తీర్చుకున్న సిల్వర్ మనీష్ కుమార్

» కార్పొరేటర్ తీరుపై తెలంగాణ ఉద్యమకారుడి నిప్పులు

**భారతీయ వెలుగు కూకట్ పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ను పట్టి పీడిస్తున్న దౌర్భాగ్యం నేటితో తొలగిపోయిందని, ఇకపై ఈ ప్రాంత ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత




సిల్వర్ మనీష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బల్కంపేట ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. డివిజన్ అభివృద్ధిని కార్పొరేటర్ పూర్తిగా విస్మరించారని మనీష్ కుమార్ విమర్శించారు. కేవలం ఫోటోలకు పోజులివ్వడం, ప్రచార ఆర్భాటాలకే పరిమితమయ్యారని మండిపడ్డారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి పరిపాలనను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. స్థానిక కార్పొరేటర్ తీరును విమర్శిస్తూ ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ యువత జీవితాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆఫీసుల పేరు చెప్పి విలువైన భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమాలకు పాల్పడుతూ డివిజన్ ప్రతిష్టను దిగజార్చారని విమర్శించారు. డివిజన్కు పట్టిన శని వదిలిపోయిందని వ్యాఖ్యానించిన మనీష్ కుమార్, రాబోయే రోజుల్లో ఆల్విన్ కాలనీ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, పారదర్శకమైన పాలన అందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మార్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డివిజన్ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అందంగా ఇంటిని తీర్చిదిద్దడంలో డెకరేషన్ల పాత్ర అమోహం రాగం

**భారతీయ వెలుగు కొండాపూర్ ప్రతినిధి**




ఇంటిని అందంగా తీర్చిదిద్దడంలో ఇంటీరియర్ డెకరేషన్లు పాత్ర ఎంతో కీలకమని శేరి లింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజక వర్గం లోని కొండాపూర్ లో డికాన్ ఇంటీరియర్ ప్రొపరైటర్ అనూప్ మిశ్రా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డెకరేషన్ కార్యాలయాన్ని మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ ఇల్లును అందంగా ఆహ్లదకరమైన వాతావరణంలో సుందరంగా తీర్చిదిద్దడంలో ఇంటీరియర్ పాత్ర ఎంతో కీలకమని తెలిపారు ఇంటీరియర్ అంచలంచలుగా ఎదిగి మరిన్ని బ్రాంచ్లను ఏర్పాటు చేసి ఉన్నతమైన స్థితికి ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండలరావు స్థానిక నాయకులు సైదులు, మిశ్రా, శివ, రాకేష్, గిరి గౌడ్ ,మహేష్ ,అనిల్ రెడ్డి, సుబ్బారావు, కాలనీవాసులు పాల్గొన్నారు

# జి.వి.ఆర్. కరాటే అకాడమీ శిక్షణ మరియు ఉపాధి అవకాశాల పోస్టర్ ఆవిష్కరణ

» మేయర్ గద్వాల విజయలక్ష్మి

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 10:**
జీవీఆర్ కరాటే అకాడమీ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని హైదరాబాద్ మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి మంగళవారం మేయర్ ఆఫీసులో నిర్వహించారు.
మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి శిక్షణార్థులకు (నిర్వాహకులు) అభినందనలు తెలుపుతూ, యువతకు నైపుణ్య శిక్షణ మరియు ఉపాధి అవకాశాల పట్ల ప్రోత్సాహకరమైన ప్రసంగం చేశారు. ఇలాంటి స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్లు యువతకు స్వయం ఉపాధి, ఆత్మవిశ్వాసం, మరియు భవిష్యత్ భద్రతలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. సమాజంలో యువతకు ప్రాధాన్యం




మరియు నైపుణ్య శిక్షణ కల్పించడం ప్రభుత్వ విధానాల కంటే ప్రైవేట్ ఇనిస్టిట్యూషన్ల ద్వారా కూడా విజయవంతం కావచ్చని ప్రోత్సహించారు.
ఈ కార్యక్రమంలో హిమాయత్నగర్ కార్పొరేటర్ అండ్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు మహాలక్ష్మి రామన్న గౌడ్, జి.వి.ఆర్. కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీ. ఎస్. గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ బ్రోచర్లో రెండు సంవత్సరాల పాటు నిర్వహించనున్న స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ వివరాలు ఉన్నాయి. మొదటి సంవత్సరంలో కరాటే, సెల్ఫ్ డిఫెన్స్, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ మరియు బోధనా నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వబడుతుంది. రెండవ సంవత్సరంలో పాఠశాలలు, కళాశాలలు మరియు వివిధ సంస్థల్లో ఇంటర్న్షిప్తో కూడిన బోధనా అనుభవం కల్పించి స్టైఫండ్ కూడా ఇవ్వబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు 9494112424 నంబర్ను సంప్రదించవచ్చు.
హైదరాబాద్ కేంద్రంగా సేవలు అందించబడతాయి.

# స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

– నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ తదితర పార్టీలు

లోక్సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎంపీలు లోక్సభ సెక్రటరీ జనరల్కు నోటీసులు అందజేశారు. అవిశ్వాసం నోటీసులపై 119 మంది ఎంపీలు సంతకాలు చేశారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ ఎంపీలు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలు అవిశ్వాసం నోటీసులపై సంతకాలు చేసేందుకు ఒప్పుకోలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చేందుకు టీఎంసీ నిరాకరించింది. సభలో తాము మాట్లాడేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తాజా బడ్జెట్ సమావేశాల సందర్భంగా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. భారత్–చైనా ఉద్రిక్తతలకు సంబంధించి ఆర్మీ మాజీ చీఫ్ నరవణె అముద్రిత పుస్తకంలోని అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చర్చకు పట్టుబట్టిన నేపథ్యంలో ఎంపీలు నిరసనలకు దిగి సస్పెన్షన్కు గురయ్యారు.

# సజావుగా ఎన్నికల నిర్వహణ

» అధికారులు చెక్ లిస్ట్ చూసుకోవాలి
» జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:10,**
బుధవారం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా మేరీ ఏనాట్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను పరిశీలించారు. నేడు జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లను, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణిని పరిశీలించారు. పాఠశాలలో ఆవరణలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి,పోలింగ్ అధికారులకు ఇచ్చిన మెటీరియల్ చెక్ చేశారు.



పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి వెళ్లి,ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు.
బ్యాలెట్ పత్రాలు, బాక్స్ లు జాగ్రత్త గా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రి బ్యూ షన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలి అన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా 24గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియ జేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయే దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రూట్ల వారీగా బస్సులు బయలుదేరే విధంగా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ నారాయణ పాఠశాలలో అగ్నిప్రమాదం







- మంటల కారణంగా దట్టమైన పొగ..
- అప్రమత్తమైన కళాశాల యాజమాన్యం..
- విద్యార్థులను బయటికి తరలింపు
- ఘటన స్థలానికి అగ్నిమాపక సిబ్బంది
- మంటలను అదుపులోకి రావడంతో ఊపిరి పీల్చుకున్న పాఠశాల యాజమాన్యం

**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి**

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఓ స్కూల్ బిల్డింగ్ లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ప్రాంతం దట్టమైన పొగతో నిండిపోయింది. ఏం జరుగుతుందో తెలియక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, భయంతో భయంతో పరుగులు తీశారు. దట్టమైన పొగ తో నిండిపోయిన పాఠశాలలో విద్యార్థులు అరుపుల కేకలు చిన్నారులు బిక్కు బిక్కుమంటూ కనిపించారు. అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం. ఉపాధ్యాయుల చాకిచక్రంతో చిన్నారులను బయటికి తరలించారు. సమాచారం దావలంగా వ్యాపించడంతో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏమయిందో అంటూ ఒక్కసారిగా పరుగులతో పాఠశాల వద్దకు చేరుకున్నారు. ఏం జరిగిందో తెలియక గందరగోళమైన భయానకమైన పరిస్థితి నెలకొంది. ఈ ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మియాపూర్ పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న నారాయణ పాఠశాలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగయి. పాఠశాలలో పొగతో నిండిపోయింది. యాజమాన్యం వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే అగ్నిమాపక శకటాలకు సకాలంలో చేరుకొని అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. మంటలను అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మియాపూర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని జరిగిన తీరును పరిశీలించరు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు మురికిమయం

- ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు అధికార పార్టీ గాలం
- రాజీకుదిరితే రొక్కమ్ ఇస్తాం - కుదరకపోతే భేదిరింపులు
- ప్రజాస్వామ్యం అభాసు పాలు..!అధికారం మాదే ఇతరులు గెలిస్తే అభివృద్ధికి అడ్డు: సీఎం ప్రకటన దుమారం..!!




**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో హైదరాబాద్, ఫిబ్రవరి:10,**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలు నాయకుల ప్రసంగాల్లో ముత్యాలాంటి మాటలే మురికి మయంగా మారిన సంఘటనలు, చోటు చేసుకున్నాయని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు వాపోతున్నారు. కాంగ్రెస్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, గ్యారంటీలు అమలు పరచని కారణంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రచారానికి వార్డుల్లోకి వెళితే ఓటర్లు వారి మాటలను వినడానికి కూడా ఇష్టపడటం లేదని, సీక్రెట్ ఏజెన్సీలు, పోలీస్ ఇవేదికలు సహితం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సర్వేలు రావడంతో అధికార పార్టీ నాయకులు సీఎం, మంత్రులు సహితం ఎన్నికల పోరులో క్షేత్ర స్థాయిలో పనిమొదలు పెట్టారు. ఇందులో ప్రధానగా ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు గాలం వేయడం ప్రారంభించారని బిఆర్ ఎస్, బీజేపీ స్వాతంత్ర అభ్యర్థులు ఆరోపణలు చేస్తున్నారు. రాజీకుదిరితే రొక్కమ్ ఇస్తాం కుదరకపోతే భేదిరింపులకు దిగుతున్నారని, బీజేపీ ఎంపీ డీ.కే అరుణ, బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేటీఆర్, హరీష్ రావులు నిత్యం పాత్రికా సమావేశాల్లో ఆరోపిస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ... ప్రజా పాలనా-ప్రగతి బాట పేరుతో కోట్ల రూపాయలను కాంగ్రెస్ పార్టీ పరువు కాపాడు కోనేందుకు ప్రయత్నం చేయడాన్ని వారు తప్పు బట్టారు. ఉచిత పథకాలు పేరుతో ప్రజలను నిలుపుదోపిడి చేస్తున్నారని, మండిపడ్డారు. ఉచితాలకు వినియోగించే డబ్బాంత ప్రజలు కట్టే పన్నులనుండి వసూలు చేస్తారనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఉచితాలు అభివృద్ధికి ఆటంకం అని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కుదరదని, దీని కారణంగా ఉపాధి కల్పన ఆగిపోవడం, ఉద్యోగుల జీతాలు, పదవి విరమణ పొందిన ఉద్యోగులకు బెనిపిట్స్ ఇవ్వడానికి డబ్బుల కొరత ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాస్వామ్యంను అభాసు పాలు చేస్తున్నారని, అధికారం మాదే ఇతరులు గెలిస్తే అభివృద్ధికి అడ్డు పడి జరగనీయమని సీఎం రేవంత్ రెడ్డి ప్రచార సభల్లో ప్రకటించడం రాజ్యాంగాన్ని ఉల్లంగించడమే నని అన్నారు. ఓడి పోతామనే భయంతో ప్రతి పక్ష పార్టీలకు చెందిన బి ఫామ్ ల పై పోటీ చేసిన అభ్యర్థుల కు డబ్బులు ఏరా వేయడం, లొంగకపోతే భేదిరించి పార్టీ మార్పుకు పునుకోవడం విచారకరమణి, వికారాబాద్ పట్టణంలో బిఆర్ ఎస్ పార్టీ కి చెందిన అభ్యర్థులకు పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి ని నామినేషన్ ఉపసంహరించు కొని ఏక గ్రీవం అయినా అభ్యర్థి ని, పోటీలో ఉన్న అభ్యర్థులకు బెదిరించి కాంగ్రెస్ పార్టీ తరపున తిప్పుకోవడం సిగ్గు చేటని ఆరోపించారు.

# నిర్మాణం మధ్యలో ఆగిన రైల్వే పై ఓవర్ బ్రిడ్జిలు పూర్తి చెయ్యండి

- ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి



**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో, తెలంగాణ, ఫిబ్రవరి:10,**

చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్నటువంటి రైల్వే పై ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండర్ బ్రిడ్జిల పనులు సత్వరమే చేపట్టాలని కోరుతూ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం న్యూఢిల్లీలోని రైలు భవన్ నందు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ కుమార్ జైన్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం శంకరపల్లి ప్రాంతానికి విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి కూడా ఈ మేరకు వినతిపత్రం అందజేసినట్టు ఆయన వివరించారు. నావంధ్గి రైల్వేస్టేషన్ లో హుబ్లీ ఎక్స్ ప్రేస్ రైలు నిలపడానికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సానుకూల ప్రతిపాదన పంపడం జరిగిందని, దానికి అనుగుణంగా రైల్వే బోర్డు ద్వారా తక్షణం హుబ్లీ ఎక్స్ ప్రేస్ రైలును ఆపడానికి తగిన చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ పట్టణంలోని జిల్లా కోర్టు వద్ద, రామయ్య గూడ ప్రాంతాలలో ఉన్నటువంటి రైల్వే లెవెల్ క్రాసింగ్ల వద్ద డిపిఆర్ లు పూర్తయిన దృష్ట్యా ఆర్ఓబి, ఆర్ యుబిల నిర్మాణానికి వెంటనే పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కొండకల్, ముబారక్ పూర్, మర్పల్లి, పాత శంకర్పల్లి, మొరంగపల్లి (సదశివాపేట రోడ్డు), గేట్ వనంపల్లి, గొల్లగూడ, నావంధ్గి, సిద్ధాంతి, శాతం రాయి, ఫతేపూర్ ఎల్.హెచ్.ఎస్ ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరగా రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని ఎంపీ ఒక ప్రకటనలో తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు
# మూడు వేల అదనపు బలగాలతో ఎన్నికల బందోబస్తు

- పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్
- ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై సమగ్ర దర్యాప్తు
- డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని చెప్పారు. ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను ఎన్నికల బందోబస్తు సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో 1,183 లైసెన్స్‌డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. 4,318 మందిని బైండోవర్ చేశాం. 398 నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేశాం. 4 రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 55 చెక్‌పోస్టులు ఉన్నాయి. 181 ఫ్లయింగ్ స్క్వాడ్స్ సిద్ధం చేశాం. ఇప్పటివరకు రూ.3.09 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 142 కేసులు నమోదు చేశామని అన్నారు. మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మహాదేవప్ప ఆత్మహత్య లేఖ రాయలేదని తెలిసింది. అయితే విచారణలో వివరాలు తెలుస్తాయని అన్నారు. హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్ ప్రమాదం ఎలా జరిగిందనేది విచారణ చేస్తున్నాం. ఏసీబీ కేసు 2015లో ఉన్న ఆధారాలు కోర్టుకు ఇచ్చాం. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా అన్నీ పరిశీలించి నివేదికలు ఇచ్చాం. సాంకేతిక నిపుణులతో డేటాను రిట్రీవ్ చేస్తున్నాం అని డీజీపీ తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయనే అనుమానాల నేపథ్యంలో, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పందించారు. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం, కేసుల విచారణ ఏ దశలో ఉందనే విషయాలపై ఆయన స్పష్టతనిచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో ఎఫ్ఎస్ఎల్ లోని సర్వర్ రూమ్‌లు పూర్తిగా కాలిపోయాయని డీజీపీ వెల్లడించారు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ సర్వర్లకు ఎటువంటి బ్యాకప్ వ్యవస్థ అందుబాటులో లేదు. 'సర్వర్ రూమ్ పూర్తిగా దగ్ధమైంది. డేటా బ్యాకప్ లేకపోవడం వల్ల కొంత సమాచారం కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే, ప్రస్తుతం సాంకేతిక నిపుణుల బృందం రంగంలోకి దిగి, కాలిపోయిన సర్వర్ల నుండి డేటాను తిరిగి వెలికితీసే ప్రయత్నాలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కొన్ని కీలక కేసుల ఆధారాలు మాయమయ్యాయనే ప్రచారాన్ని డీజీపీ కొట్టిపారేశారు. ముఖ్యంగా 2015 నాటి ఏసీబీ కేసుల ఓటుకు నోటు వంటివి గురించి ప్రస్తావిస్తూ, ఆ కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను తాము 2021లోనే కోర్టుకు సమర్పించామని స్పష్టం చేశారు. అందువల్ల ఇప్పుడు జరిగిన ప్రమాదానికి, ఆనాటి కేసుల ఆధారాలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా ఆయన స్పందించారు. ఈ కేసులో కావాల్సిన అన్ని అంశాలను ఇప్పటికే నిశితంగా పరిశీలించామని, దానికి సంబంధించిన నివేదికలను ఇప్పటికే సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేశామని తెలిపారు.

# బడ్జెట్ సమావేశాలకు జగన్ హాజరు

- తొలిరోజు వచ్చిపోయే అవకాశం
- అసెంబ్లీ వ్యూహంపై పార్టీ నేతలతో చర్చ

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగం జరిగే సమయంలో జగన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే సమయంలో అనుసరించాల్సిన వ్యూహంపై ఇప్పటికే పార్టీ కీలక నేతలు కసరత్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ఇటీవల వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులు, తిరుమల లడ్డూ వ్యవహారంలో ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా సభలో నిరసన తెలపాలా అనే అంశాలపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం వైఎస్ జగన్ అధ్యక్షతన వైసీపీ శాసనసభా పక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశం అనంతరం అసెంబ్లీలో వైసీపీ అనుసరించాల్సిన తుది వ్యూహంపై స్పష్టత రానుంది. గత ఏడాది కూడా బ్జడెట్ సమావేశాల తొలి రోజున గవర్నర్ ప్రసంగ సమయంలో అసెంబ్లీకి హాజరైన జగన్, ఆ తర్వాత సమావేశాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ఈసారి కూడా తొలి రోజు సమావేశాలకే పరిమితం అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. శాసనమండలి సమావేశాలకు మాత్రం యథావిధిగా వైసీపీ మండలి సభ్యులు హాజరవుతారని సమాచారం. కూటమి ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలకు, ఆరోపణలకు చెక్ పెట్టే దిశగా వ్యూహాత్మకంగానే జగన్ అసెంబ్లీకి హాజరవుతున్నారని వైసీపీ నేతలు అంటున్నారు. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంతో పాటు, కీలక అంశాలపై గట్టిగా నిలదీయాలన్నదే వైసీపీ లక్ష్యంగా కనిపిస్తోంది. శాసనసభా పక్ష సమావేశం అనంతరం పార్టీ అధికారికంగా తన నిర్ణయాన్ని ప్రకటించనుంది.

# ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు "సత్తి దంపతుల" పరామర్శ



**భారతీయ వెలుగు,తూ గో జిల్లా ప్రతినిధి సత్తి వెంకటరెడ్డి, అనపర్తి/వెంకటాయపాలెం):**

సోదర వినియోగం తో బాధపడుతున్న ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ మండపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తోట త్రిమూర్తులు ను అనపర్తి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పరామర్శించారు.సోమవారం రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలోని తోట త్రిమూర్తులు స్వగృహానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు పరామర్శించారు.ఇటీవల మృతి చెందిన తోట సత్యనారాయణ స్వయానా తోట త్రిమూర్తులు సోదరుడు.ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా తులసీ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ల సమైక్య అధ్యక్షులు, సర్పంచ్ కోసూరి శ్రీనివాస్(వాసు), సర్పంచులు కుడుపూడి మాధవి లత శ్రీనివాస్ (గంద్రేడు), కొటికలపూడి చినబాబు (రామేశ్వరం), సుందరపల్లి ప్రమీల వీరభద్రరావు (పైన), కొల్లు లావ కుమారి పెద్దకాపు (చింతపల్లి), పార్టీ పెద్దపూడి మండల కన్వీనర్ గుత్తుల రమణ, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, కర్రి శ్రీ వెంకటరెడ్డి, తాతారెడ్డి, నాగరాజు, రాజుపాలెం రావు, ఇంకా పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# శ్రీశైలంలో బ్రహ్మోత్సవాలు నేడు పట్టువస్త్రాల సమర్పణ



శ్రీ త్రికోటేశ్వర స్వామి వారి తిరుణాళ్ల సందర్భంగా అంగరంగ వైభవంగా ముస్తాబవుతున్న కోటప్పకొండ



శ్రీశైల క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజైన నేడు సాయంత్రం ద్వారకా తిరుమల ఆలయం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. రాత్రి వేళ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివార్లకు భృంగి వాహన సేవ, గ్రామోత్సవం నిర్వహించనున్నారు. భక్తుల సౌకర్యార్థం ఈనెల 13 నుంచి 16 వరకు లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేయనుండటం విశేషం.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం?




**భారతీయ వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి (అనపర్తి/రాజమహేంద్రవరం):**

గ్రామ పంచాయతీల ఎన్నికలకు ఏపీ లో రంగం సిద్ధం అవుతోంది. పంచాయతీ సర్పంచ్లు,పాలకవర్గ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ రెండో తేదీ నాటికి ముగుస్తుండటంతో రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లా పంచాయతీ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.గడువులోపు ఎన్నికలు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు.

దీంతో అన్నీ సజావుగా సాగితే మార్చి చివరికి కానీ ఏప్రిల్ మొదటి వారంలో గాని పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండవచ్చని భావిస్తున్నారు. 2026 జనవరి 1 నాటికి జిల్లాలో ఓటర్ల జాబితా ఆధారంగా పంచాయతీల్లో ఓటర్ల జాబితాలను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.కాగా త్వరలో పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో గ్రామాల్లో ఇప్పటి నుండే రాజకీయ పార్టీల నాయకులు ఎవరిని పంచాయతీ బరిలో దింపాలి ఏ ఏ గ్రామం,ఏయే వార్డులు రిజర్వ్ కానున్నాయని తర్జన భర్జన పడుతున్నారు.అయితే స్థానిక ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ ప్రారంభమైంది.మార్చి 9న తుది జాబితా ప్రచురించనున్నారు.

# మహదేవప్ప ఆత్మహత్యపై విచారణ చేయాలి
# మాఫియా రాజకీయాలతోనే ఆత్మహత్య

**- కుటుంబ సభ్యులకు బిజెపి నేతల పరామర్శ**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, గిరిజన బిడ్డ ఎరుకల మహదేవప్ప ఆత్మహత్య చేసుకొవడం తీవ్ర కలకలంగా మారింది. మాఫియా రాజకీయాలు, అహంకార ధోరణి తట్టుకోలేకే మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మహత్యపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు స్పందించారు. మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని, మహదేవప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎంపి డికె అరుణతో కలసి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయించాలన్నారు. ఆత్మహత్యకు వేధింపులే కారణమని అన్నారు. ఇదిలావుంటే మహదేవప్పది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ చేసిన హత్య అని ఎంపి డికె అరుణ మండిపడ్డారు. 'ఓటమి భయంతోనే బెదిరింపులు, అరాచకాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని రాళ్లతో కొట్టే పరిస్థితి రాబోతోంది. మా సహనాన్ని పిరికితనంగా భావిస్తారా?. ఎన్నికల తరువాత కాంగ్రెస్‌పై యుద్ధం చేయబోతున్నాం. బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్తాపితం చేసే రోజులొచ్చాయి. మహదేవప్ప ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలి. నిష్పాక్షికంగా విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షాంచాలని ఆమె డిమాండ్ చేశారు.

# ఆర్థిక భారం తో వైద్య పరీక్షలకు దూరం

» ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు..

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 10**

పక్షవాతంతో మంచం పట్టిన ఇంటి పెద్ద అందరూ ఉన్న ఎవరు లేని అనాధ, ఆర్థిక భారంతో వైద్య పరీక్షలకు దూరం, పస్తులుంటూనే దేవునిపై భారం, ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది ఈ పేద కుటుంబం.., పక్షవాతంతో మంచం పట్టిన అభాగ్యుని కుటుంబం పస్తుల పాలైంది. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబానికి పిడికెడు మెతుకులు పెట్టే ఇంటి యజమాని పక్షవాతంతో మంచంపట్టాడు, వైద్య పరీక్షలు చేయించుకుందామంటే ఆర్థిక భారం వెంటాడుతుంది.. ఈ అభాగ్యునికి అందరూ ఉన్న ఎవరూ లేని అనాధగా మిగిలిపోయిన హృదయ విదారక ఘటన వరంగల్ లోని ఉర్సులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వరంగల్ జిల్లా ఖిలావరంగల్ మండలం ఉర్స్, ప్రతాపనగర్ ప్రాంతానికి చెందిన మాటేటి రాజేందర్ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి భార్య మంజుల, కూతురు సాహితీ, కుమారుడు సాయి తేజలు ఉన్నారు. రాజేందర్ భార్య మంజుల భర్తకు చేదోడు వాదోడుగా బీడీల పనిచేస్తూ ఆర్థికంగా తోడుగా ఉంటుంది. అయితే రాజేందర్ కు గత కొన్ని సంవత్సరాలుగా మెడ నరాల నొప్పితో బాధపడుతున్నాడు. ఈ వ్యాధి చికిత్స స్థానిక ఎం .జీ.ఎం లో మందులు వాడుతూ.. వస్తున్నాడు. ఎంజీఎం ద్వారా



తెచ్చుకున్న మందులపైనే ఆధారపడి చికిత్స పొందుతున్న క్రమంలో వ్యాధి నయం కాకపోగా పక్షవాతం బారిన పడ్డాడు. పక్షవాతం ఎడమ చేయి ఎడమ కాలుకు వచ్చింది. ఫలితంగా రాజేందర్ సొంత పనులు చేసుకునే పరిస్థితి లేకుండా ఉన్నాడు. దీంతో భార్య సహకారంతోనే రాజేందర్ సహపర్యాలు పొందుతున్నాడు. రాజేందర్ మంచాన పడటంతో క్రమక్రమంగా భార్య మంజుల సైతం అనారోగ్యానికి గురైంది. దీంతో ఇల్లు గడవరం కష్టంగా మారింది. ఇంటి సమస్యలు ఉత్పన్న మవుతున్న క్రమంలో కుమారుడు సాయి తేజ కూడా ఎలాంటి పనులు చేయక పోవడం తో కుటుంబం గడవడం కష్టంగా మారింది. ఒకే కుటుంబంలో ముగ్గురు నిస్సహాయ స్థితిలో కూరుకుపోయారు. ఉన్న ఒక కుమార్తె ఏదైనా పని దొరికితే చేస్తాననీ ఎదురు చూస్తుంది. రాజేందర్ గత వారం రోజుల క్రితం హనుమకొండ బాల సముద్రంలోని ఒక ఆస్పత్రి వైద్యున్నీ కలిశాడు. వైద్య పరీక్షలు చేసిన వైద్యుడు పక్షవాతాన్ని నయం చేస్తానని నెలకు రూ. 4000 చొప్పున మూడు నెలల్లో నయం చేస్తానని రూ.12000 ఖర్చులు అవుతాయని వైద్యుడు సూచించాడు. అయితే రాజేందర్ బంధువులు ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ అందరున్నా ఎవరు లేని అనాధగా మిగిలిపోయాడు. కేవలం రూ. 12000 రూపాయలు ఇవ్వడానికి ఎవరు ముందుకు రావడం లేదనీ రాజేందర్ భార్య మంజుల తెలుపుతూ వాపోయింది. ఎవరైనా దాతలు ఉంటే ఆర్థిక సాయం అందిస్తారని అపన్న హస్త కోసం ఎదురు చూస్తున్న మాటేటి రాజేందర్. ఫోన్ పే నెంబర్ 9390494294 (సాహితి, కూతురు) మాటేటి రాజేందర్ అకౌంట్ నంబర్ 73099317013, ఐ.ఎఫ్.ఎస్.సీ. కోడ్ టీజీ ఆర్ బీ 0005154. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రంగశాయిపేట, వరంగల్.

# పాములపర్తి జన్మదినం సందర్భంగా అన్నదానం



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 10**

ప్రముఖ ఆయుర్వేద వైద్యులు పాములపర్తి రామారావు జన్మదినం సందర్భంగా మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా వైద్యులుగా ఉచితంగా వేలాదిమందికి వెన్నుపూస, కీళ్ల సమస్యలకు వైద్యం అందిస్తున్న రామారావు ఆరోగ్యవంతంగా ఉండాలని కాంక్షిస్తూ ఆయన అనుయాయులు మెడికల్ నాగరాజు, శ్రీనివాస్, నష్కల్ నాగరాజు, ప్రకాష్, సందీప్ పాల్గొని గుడిసేవాసుల ప్రాంతాల్లో అన్నదానం చేశారు. పలువురు పుర ప్రముఖులు , అభిమానులు, వైద్యంకోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని పలు జిల్లాల నుండి వచ్చిన వారు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కుటుంబసభ్యులు కూడా వేడుకగా జన్మదినాన్ని జరిపారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులు





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 10**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో మంగళవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులు తన జన్మదినోత్సవమును పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు. ఆలయానికి విచ్చేసిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ స్నపన మండపంలో అర్చకులు శ్రీ టక్కర్సు సత్యం ఆధ్వర్యవమున అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ ట్రాఫిక్ ఆధ్వర్యంలో బస్ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 10**

నిన్న పర్వతగిరి ప్రాంతంలో జరిగిన పాఠశాల బస్సు ప్రమాదం నేపథ్యంలో సీపీ ఆదేశాల మేరకు హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇందులో భాగంగా ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బస్ డ్రైవర్ల కు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. స్కూల్ బస్సు డ్రైవర్లు మద్యం సేవించి వాహనము నడిపితే కఠినం వ్యవహరిస్తామని ఇన్స్ స్పెక్టర్ పేర్కొన్నారు.

## చైర్మన్ జంగా రాఘవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పింగిలి అశోక్ రెడ్డి, నేతలు





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 10**

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పింగళి అశోక్ రెడ్డి, సుధా చందర్ తన మిత్ర బృందంతో కలిసి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను కలిసి పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాభినందనలు తెలియజేశారు. చైర్మన్కు కేక్ కట్ చేయించి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగా పింగళి అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. జంగా రాఘవరెడ్డి ప్రజా సేవలో ముందుండి పనిచేస్తూ ఆయిల్ ఫెడ్ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని, మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు

# ఘనంగా చైర్మన్ జంగా రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు







» అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి చైర్మన్ జంగా రాఘవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు..

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 10**

తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పుష్ప గుచ్ఛాలు అందజేసి, కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ సంస్థ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని కొనియాడారు. రైతులకు మేలు చేసే విధంగా పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, నూనె గింజల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం కల్పించడంలో ఆయన పాత్ర విశేషమని పేర్కొన్నారు. జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ, తనపై చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, సహకార రంగ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అందరి ఆశీస్సులతో మరింత సేవ చేయడానికి కట్టుబడి ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, ఆయిల్ ఫెడ్ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పి ఎం ఎం ఎస్ వై నిధుల విడుదలలో జాప్యం పై పార్లమెంట్ ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

» తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారులకు తీరని అన్యాయం - వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 10**

ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన (పి ఎం ఎం ఎస్ వై) కింద తెలంగాణకు మంజూరైన నిధులను విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఇది మత్స్యకారుల సంక్షేమంపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు. మంగళవారం వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డైరీ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్) ఇచ్చిన సమాధానమే కేంద్రం వైఖరిని బయటపెట్టిందని డా. కావ్య పేర్కొన్నారు. 2020- 21 నుంచి తెలంగాణకు రూ.196.80 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినా, కేంద్ర వాటా



రూ.68.14 కోట్లలో గత మూడు సంవత్సరాల్లో కేవలం రూ.13.34 కోట్లు మాత్రమే విడుదల చేశారని పేర్కొన్నారు. 2022-23లో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. హ్యాచరీలు, ఆర్ఏఎస్ (యూనిట్లు రీసర్క్యులేటరీ ఆక్వాకల్చర్ సిస్టమ్ యూనిట్లు), కేజ్ కల్చర్, మినీ ఫీడ్ మిల్స్, లైవ్ ఫిష్ వెండింగ్ సెంటర్లకు కాగితాలపై ఆమోదాలు ఇస్తూ, క్షేత్రస్థాయిలో నిధులు విడుదల చేయక పోవడం వల్ల వరంగల్, హనుమకొండ పరిసర జిల్లాల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీ డా.కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,54,432 మంది లబ్ధిదారులు ఉన్నారని చెబుతున్న కేంద్రం, నిజంగా మత్స్యకారులకు మేలు చేయాలనుకుంటే వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేయాలన్నారు. హైదరాబాద్‌లో ఆధునిక చేపల మార్కెట్, ఫిష్ కియాస్కులు, వాహనాలు వంటి కార్యక్రమాలను గొప్పగా ప్రచారం చేసుకుంటున్న కేంద్రం, వరంగల్ వంటి ప్రాంతాలను విస్మరించారని పేర్కొన్నారు. మత్స్యకారులకు న్యాయం జరిగే వరకు ఈ అంశాన్ని వదిలిపెట్టేది లేదని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చర్యలు చేపట్టాలి

»హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 10**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు , ప్రోగ్రాం అధికారులు, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారితో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల ఏరియా ఆసుపత్రి, కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్టులు అందుబాటులో ఉన్నప్పటికీ ప్రసవాల సంఖ్య చాలా తక్కువగా జరుగుతున్నాయని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఎక్కువగా జరగడానికి గల కారణాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైద్యులు, సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ప్రోత్సహించాలని అన్నారు. ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు,సంబంధిత సూపరింటెండెంట్లు , గైనకాలజిస్టులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆరోగ్య మహిళా క్లినిక్ లో పరీక్షించి మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేసిన వారికి తగిన ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ వైద్యాధికారులు యాక్షన్ ప్లాన్ షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ నాన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో హెల్త్ క్యాంపులు



నిర్వహించాలని, ఇప్పటి వరకు నిర్వహించిన క్యాంపుల వివరాలను డిఎంహెచ్వోకు రేపటిలోగా సమర్పించాలని, ఆర్ బి ఎస్ కే బృందాలు తమ షెడ్యూల్ ప్రకారం స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాలలో వైద్య పరీక్షలు నిర్వహించి పూర్తిస్థాయి రిపోర్టును సమర్పించాలన్నారు. 2025 లో జననాలలో అమ్మాయిల సంఖ్య తక్కువగా నమోదైన వేలేరు, శాయంపేట లలో అందుకు కారణాలను విశ్లేషించి దానికి అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంటీపి కిట్ ల అమ్మకాలకు సంబంధించి తనిఖీలు ఎక్కువగా నిర్వహించి గైనకాలజిస్టుల ప్రిస్క్రిప్షన్ ఆధారంగా అమ్ముతున్నారా, లేదా డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేయాలన్నారు. జనవరిలో 37 మెడికల్ షాప్స్ ను తనిఖీ చేసి వివిధ నియమాలను ఉల్లంఘించినందుకు గాను పెనాల్టీలను విధించడం ,వాటి లైసెన్సులను సస్పెండ్ చేయడం జరిగిందని హనుమకొండ డ్రగ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలియజేశారు. ఎన్ సి డి స్క్రీనింగ్ తక్కువగా చేయడానికి కారణాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు., టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో 1,98,000 మంది వలనరబుల్ జనాభా కి గాను 1,82,359 మందికి పరీక్షలు నిర్వహించినట్లు 1170 కొత్తగా టీబీ కేసులు గుర్తించి నట్లు అలాగే 511 న్యూట్రిషన్ కిట్ లు అందించినట్లు డి ఎం హెచ్ ఓ, ప్రోగ్రామ్ అధికారి తెలియజేశారు.ఎస్ ఎన్ సి యు లో అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. అలాగే అక్కడ మరింత మెరుగైన సేవలు అందించేందుకు కావలసిన ఎక్విప్మెంట్ గురించి డాక్టర్ మానస కలెక్టర్ కు విన్నవించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎ. అప్పయ్య, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ గౌతమ్ చౌహన్, జి ఎం హెచ్ ఆర్ ఎం ఓ డాక్టర్ మంజుల, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, హనుమకొండ డ్రగ్ ఇన్స్పెక్టర్ జె కిరణ్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ రుబీనా, డాక్టర్ జ్ఞానేశ్వర్, వైద్యాధికారులు, డెమో వి. అశోక్ రెడ్డి, ఎస్ ఓ జి ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
బుధవారం ఫిబ్రవరి 11, 2026

# భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,

**– విశ్వహిందూ పరిషత్ గోశాల రాష్ట్ర సంపర్కు ప్రముఖు లు ,రెడ్ క్రాస్ సొసైటీ**
**– సెక్రటరీ రాధాకృష్ణారెడ్డి నీ ఓదార్చిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్ కుమార్.**





**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 10**
భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,విశ్వహిందూ పరిషత్ గో శాల సంపర్కు ప్రముఖులు,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ఊట్కూరి రాధాకృష్ణారెడ్డిని కేంద్రం హోంశాఖ సహాయ మంత్రి వంటి సంజయ్ కుమార్ ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీగా సేవలందిస్తున్న ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి మాతృమూర్తి ఊట్కూరి వెంకటలక్ష్మి మృతి చెందగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెంకటలక్ష్మి ఉపాయాన్ని సందర్శించి నివాళి అర్పించి, రాధాకృష్ణ రెడ్డిని పరామర్శించి, పరామర్శించి మాతృమూర్తి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రాధాకృష్ణారెడ్డి మాతృమూర్తి వెంకటలక్ష్మి ప్రతపట్ల తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, రాధాకృష్ణారెడ్డి కుటుంబానికి మనోధైర్యం కలిగించాలని, ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# కరీంనగర్లో తిరుగులేని శక్తిగా బిజెపి.జనం గుండెల్లో బిజెపి.

**– కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగరడం ఖాయం.**

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 10**
గత కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు వచ్చింది “0”.ఇప్పుడు 40 గెలుస్తామని చెప్పడం పెద్ద జోక్ ఎంఐఎం తో కాంగ్రెస్ లోపాయి కారి ఒప్పందం.మైనార్టీ ఓట్లతో ఎన్నికల్లో గట్టెక్కలనే ప్రయత్నం.బి ఆర్ ఎస్ కు ఓటు వేయడం దండగ. ఆ పార్టీ ఓ అవుట్ డేటెడ్ పార్టీ. కాంగ్రెస్, ఎంఐఎం , బిఆర్ఎస్ ల కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. బిజెపి మోది ప్రభుత్వం, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లతోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యం.కరీంనగర్ భవిష్యత్తు, అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించండి.బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర భారతీయ జనతా పార్టీ జనం గుండెల్లో ఉందని, వరుసగా రెండుసార్లు జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కి బ్రహ్మరథం పట్టి, బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థులు మల్కా కొమరయ్య, అంజి రెడ్డిలను ఆశీర్వదించి గెలిపించారని,



బిజెపి జనం గుండెల్లో ఉందనడానికి పార్లమెంటు, ఎమ్మెల్సీ ఫలితాలే నిదర్శనమని., నేడు జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా పట్టణ ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారని, కార్పొరేషన్ ఫలితాల అనంతరం కరీంనగర్లో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించనుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి విజయ కేతనం ఎగురవేస్తుందని, కరీంనగర్ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుని, బల్దియా పై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా



వ్యక్తం చేశారు. రెండేళ్లయిన నగరపాలక సంస్థ అభివృద్ధి గురించి పట్టించుకోని , కార్పొరేషన్ కు ఒక్క పైసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై పట్టణ ప్రజలంతా ఆగ్రహంతో ఉన్నారన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది గుండు సున్న... నేడు ఈ ఎన్నికల్లో 40 సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, గడిచిన రెండేళ్లలో ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదనే భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. అందుకే మున్సిపల్ కార్పొరేషన్ లో గట్టెక్కడానికి చీకటి స్నేహితులు ఎంఐఎం తో లోపాయి కారి ఒప్పందం చేసుకొని , మైనార్టీ ఓట్లతో గట్టెక్కడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్ కలిసి కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే ఆశతో అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందన్నారు.

అలాగే బి ఆర్ ఎస్ పార్టీకి ఎన్నికల్లో ఓటు వేయడం దండగని, ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కరీంనగర్ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. నేడు అధికారంలో లేని బి ఆర్ ఎస్ కు ఓటు వేసి ప్రజలు నష్టపోవద్దని, డివిజన్ అభివృద్ధిని ప్రమాదంలోకి నేట్టవద్దన్నారు. గతంలో కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు నగరపాలక సంస్థ అధికారాల ను అప్పగించిన కరీంనగర్కు ఒరగా బెట్టిందేమీ లేదన్నారు. అందుకే నేడు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ , ఎంఐఎం, బిఆర్ఎస్ లకు తగిన బుద్ధి , గుణపాఠం చెప్పాలన్నారు. కరీంనగర్ అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ హోదా ఇచ్చి , వేలకోట్ల నిధులను అందించిందన్నారు. స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కట్టుబడి ఉన్నారన్నారు. కరీంనగర్ భవిష్యత్తు , అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం

**–సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురోత్తంరెడ్డి**



**భారతీయ వెలుగు సంగారెడ్డి ప్రతినిధి:**
ప్రజా ప్రభుత్వ హయాంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తేనే అన్ని విధాలుగా గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురోత్తంరెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టిస్తున్నారని. రాగి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరికీ అందాలంటే అందోలు– జోగిపేట మంగళవారం జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటరు మహాశయులను కోరారు.

# నేడే పురపాలక సంఘం ఎన్నికలు

**–హోరాహోరీగా కొనసాగిన ఎన్నికల పోరు**
**–అందరి చూపు మంత్రి నియోజకవర్గం పైనే**
**–ఓటర్లు ఆశీర్వదించేది ఎవరినో**
**–పీఠం దక్కేది ఎవరికో**

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**
వారం రోజులుగా కొనసాగిన పురపాలక సంఘాల ఎన్నికలు నేడు (బుధవారం) సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా కొనసాగనున్నాయి. ఎన్నికల కోసం అధికారులు ముందస్తుగా సర్వం సిద్ధం చేసి పెట్టారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ ఎత్తున పోలీసు బలగాలను కూడా దించారు. అన్ని ఒక ఎత్తు అవుతే జిల్లాలోని అందోలు నియోజకవర్గం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ ప్రాతినిధ్యం వహిస్తున్న అందోలు–జోగిపేట మున్సిపాలిటీ కావడంతో ఈ






మున్సిపల్ పైనే అందరి దృష్టి పడింది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్, బిజెపితో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి దామోదర్ రాజనర్సింహ, బిఆర్ఎస్ అభ్యర్థుల తరపున మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, బిజెపి అభ్యర్థుల తరపున మాజీ ఎంపీ బీబీ పాటిల్ లు వారి వారి అభ్యర్థులను గెలిపించుకునేందుకు తమదైన శైలిలో ప్రచారాలు నిర్వహించారు. తమకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఎన్నో హామీలు గుప్పించారు. ఓటర్లు మాత్రం ఎవరికీ అంతుచిక్కని అయోమయ పరిస్థితి నెలకొందని చెప్పక తప్పదు. మరి కొంత సమయంలో ఓటర్లు ఓటు వేయబోతున్నారో.. ఎవరు విజయం సాధిస్తారు 13వ తారీకు వరకు వేచి చూడాల్సిందే.
అందోలు–జోగిపేట 20 వార్డులతో మమేకమై ఉంది ఇందులో ఐదు వార్డులు అందోలులో ఉండగా మిగతా 15 వార్డులు జోగిపేట పట్టణంలో ఉన్నాయి. అయితే పట్టణంలో 16, 450 మంది ఓటర్లు ఉండగా ఇందులో 8564 మంది మహిళా ఓటరు కాగా 7886 మంది పురుష ఓటర్లు ఉన్నారు.
20 వార్డులకు గాను ఎన్నికల అధికారులు 32 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా తగు సౌకర్యాలతో పాటు అన్ని చర్యలు

# మహాశివరాత్రి, రంజాన్ పండగల సందర్భంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## -- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**జల్పల్లి : మహేశ్వరం, ఫిబ్రవరి 10 భారతీయ వెలుగు ప్రతినిధి.**
మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో మహాశివరాత్రి పండగ, రంజాన్ మాసం ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సానిటేషన్, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, టెండర్ ప్రక్రియలో ఉన్న పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆమె తెలిపారు.
ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వెంకట్రామ్, డీఈ, ఏఈలు, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని తెలిపిన

**– వెల్దుర్తి మాసాయిపేట వ్యవసాయ శాఖ అధికారినిలు ఝాన్సీ కవిత**

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 10**
మెదక్ జిల్లా వెల్దుర్తిమాసాయిపేట మండల రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ పైన అందుబాటులో ఉన్నాయని తెలిపిన వెల్దుర్తి మాసాయిపేట శాఖ అధికారిని లు ఝాన్సీ కవితలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా రైతులు,చిన్న కారు ,సన్నకారు రైతులకు 50% సబ్సిడీ అందుబాటులో



ఉన్నాయనిరైతులు తమ పట్టాదారు భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్సీ,పాస్ ఫోటో , అప్లికేషన్ రైతువేదిక నందు మూడు రోజుల



సమయం లో అందచేసి సబ్సిడీ పరికరాలు పొందగలరని వారు తెలియజేశారుఈ సందర్భంగానిముట్ల వివరాల ను వేధిస్తూ రైతులకు సబ్సిడీ రూపంలోదుక్కి దున్నే పరికరాలుపవర్ టిల్లర్,
బండ్ ఫార్మర్ ,ట్రాక్టర్ తో నడిపే పరికరాలు
కల్టివేటర్,రొటవేటర్,
గడ్డి చుట్టలు కట్టే బేలర్ లు అందులో కలవు.
పెద్ద రైతులకు 40% సబ్సిడీ పైన అందుబాటులో శ్రీ ఉన్నాను రైతు సోదరులు అందరూ ఈ సబ్సిడీ పరికరాలువినియోగించుకోగలరు.
వెల్దుర్తి మండల వ్యవసాయ శాఖ అధికారి ఝాన్సీ మాసాయిపేట మండల వ్యవసాయ అధికారినిలుకవితలు తెలిపారు

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి


**– ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటి చెప్పండి**
**– అత్యధిక ఓటింగ్ తో కరీంనగర్ ను అగ్రభాగాన నిలపండి**
**– దేశం కోసం, ధర్మం కోసం, నిజాయితీగా పనిచేసే వారికి ఓటేయండి**
**– కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ భారతీయ వెలుగు**
మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోనే అత్యధిక శాతం పోలింగ్ జరిగిన పార్లమెంట్ గా కరీంనగర్ అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశం కోసం, ధర్మం కోసం, ప్రజల అభ్యున్నతి కోసం నిజాయితీగా పనిచేసే అభ్యర్థులకే ఓటేసి ప్రజాస్వామ్య విలువలకు పట్టం కట్టాలని అభ్యర్థించారు. మీరు వేసే ఓటు మన కార్పొరేషన్, మన మున్సిపాలిటీల అభివృద్ధికి దోహదం చేయాలని ఆకాంక్షించారు. మీరు వేసే ఓటు అవినీతిపరుల, అరాచక వాదుల, భూకబ్జా దారుల పాలిట అంకుశంగా మారాలని అభిప్రాయపడ్డారు.

# ప్రజల ఆశీర్వాదంతో మా విజయం తథ్యం

**– మున్సిపల్ పై గులాబి జెండా ఎగరడం ఖాయం**
**– అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**
ఆగం కాకుండా ఆలోచన చేసి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని స్థానిక మాజీ



ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఓటర్లను కోరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా లెక్కకులేని హామీలు ఇస్తున్న అబద్ధపు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఓటర్ల కు ఆయన సూచించారు. ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవించిన తల్లులకు గతంలో కేసీఆర్ కిట్ ఇచ్చాము. దానిని ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అలాగే మహిళలకు నెలకు 2,500 ఇస్తామని, మాజీ సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లకు అదనంగా తులం బంగారం కలిపి ఇస్తామన్నా హామీలు ఎక్కడ పోయాయో కానీ ఉన్నవి పీకి పారేస్తున్నారు. ప్రజా పాలన అంటూ ప్రజలను మోసం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అందోలు – జోగిపేట మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## సెంచరీతో కదం తొక్కిన గజ్వేల్ బాకీ హిశాంత్



**గజ్వేల్ ఫిబ్రవరి 10, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన బాకీ స్వామి కుమారుడు బాకీ హిషాంత్ సంగారెడ్డిలో జరుగుతున్న అండర్ 19 ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ లో ప్రతిభ చాటుతూ మెదక్ జిల్లా వర్సెస్ ఖమ్మం క్రికెట్ మ్యాచ్ లో 117 బాల్స్ లో 106 రన్ చేసి శభాష్ అనిపించుకున్నారు, అలాగే మెదక్ వర్సెస్ మహబూబ్ నగర్ తో జరిగిన మ్యాచ్ లో 64 రన్స్ చేసి ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా గజ్వేల్ క్రీడాకారులు మాట్లాడుతూ బాకీ హిషాంత్ క్రికెట్ ఈ లో రాణిస్తూ గజ్వేల్ పేరును నిలబెడుతూ క్రికెట్ టోర్నమెంట్ లో చక్కని ప్రతిభ కనబరుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు, క్రికెట్ క్రీడాభిమానులు వారికి అభినందనలు తెలిపారు

## గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



**ఇల్లంతకుంట,ఫిబ్రవరి10:**
ప్రజల సహకారం తో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ జుట్టు శేఖర్ అన్నారు. మంగళవారం ఇల్లంతకుంట మండల పరిధిలోని పత్తికుంటపల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎల్లపుడూ కృషి చేస్తానని, ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికాబద్ధంగా మండలంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అన్నారు. మౌలిక వసతులు రోడ్లు, తాగునీరు, విద్యుత్, ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.రెండు సంవత్సరాలకు గాను గ్రామంలో చేపట్టాల్సిన సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులతో కూడిన గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ యాక్షన్ ప్లాన్‌కు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.. గత సమావేశం తీర్మానాలు సెక్రటరీ సాయి సుధ ప్రజలకు చదివి వినిపించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మనోహర్ రెడ్డి,వార్డు సభ్యులు జుట్టు రాజమని,పావని,భారతి,రవి,మల్లయ్య,పూజ. గ్రామ ప్రజలు తిరుపతి రెడ్డి,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,అంగన్వాడి టీచర్,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత - ఖేజ లపై అవగాహన సదస్సు



**చిగురుమామిడి, ఫిబ్రవరి 10 ( భారతీయ వెలుగు ):**
ముదిమాణిక్యం గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం తేదీ 9 ఫిబ్రవరి 2026 నుండి 13 ఫిబ్రవరి 2026 వరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఫైనాన్షియల్ లిటరసీ వీక్ లో భాగంగా కేవైసీ పట్ల ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముల్కనూర్ బ్రాంచ్ మేనేజర్ అరుణ్ గారు మాట్లాడుతూ కేవైసీ ని అప్డేట్ చేయడం, సికేవైసీ, మనీ మ్యూల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా తెలియని లింకులతో కేవైసీ చేయవద్దని, సులభంగా వచ్చే డబ్బు కోసం తీసుకునే రిస్క్ ఎప్పుడూ లాభదాయకం కాదు అని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. VIDs CFL నితిన్ మాట్లాడుతూ మన బ్యాంక్ అకౌంట్ లు సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తగా వినియోగించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముదిమాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కుతుబుద్దీన్.వార్డ్ సభ్యులు. మరియు సిఏలు. మహిళలు పాల్గొన్నారు.

## పాములపర్తి గ్రామంలో 'కనువిప్పు' కార్యక్రమం:

**ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించిన మార్కుక్ ఎస్ఐ దామోదర్**




**మార్కుక్ ఫిబ్రవరి 10 భారతీయ వెలుగు**
మార్కుక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాములపర్తి గ్రామంలో ప్రజల్లో చైతన్యం నింపే లక్ష్యంతో 'కనువిప్పు' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో జరుగుతున్న సామాజిక రుగ్మతలు, సైబర్ నేరాలు, మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై గ్రామస్తులకు కనువిప్పు కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మర్కోక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులతో సహకరించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు. యువత పెడదోవ పట్టకుండా, వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎూూ తిరుపతి, గ్రామ ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రూ.700 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

**హైదరాబాద్:ప్రతినిధి ఫిబ్రవరి 10 భారతీయ వెలుగు**
కొండాపూర్‌లో రూ.700 కోట్ల విలువైన భూమిని హైడ్రా కాపాడింది. శేరిలింగం పల్లి మున్సిపల్ కార్యాలయం- మదీనగూడ మార్గంలో హైడ్రా ఆపరేషన్ చేపట్టింది. స్థానిక జంగమోని కుంటకు సంబంధించిన 4 ఎకరాల భూమిని కబ్జాదారులు ఆక్రమించారు. మట్టిపోసి ప్లాట్లుగా చేసి అమ్మకానికి సిద్ధమయ్యారు. దీంతో వారిపై రెవెన్యూ అధికారులు కేసులు పెట్టారు. ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా అధికారులు కుంట చుట్టూ ఫెన్సింగ్ ప్రక్రియ చేపట్టారు.

## వధువుకు 14.. వరుడికి 54



వరకట్నాల గురించి మనం వినే ఉంటాం. అయితే కాలగర్భంలో కలిసిపోయిన కన్యాశుల్కానికి మళ్లీ బీజం వేసిందో తల్లీ. రూ.2 లక్షలకు కన్నబిడ్డనే బేరం పెట్టింది. రూ.50 వేలు అడ్వాన్సుగా తీసుకొని 14 ఏళ్ల చిన్నారిని 54 ఏళ్ల వ్యక్తికిచ్చి వివాహం జరిపించింది. చిన్నాన్న సాయంతో ఆ బాలిక బయటపడింది.

## ఎన్నికలసామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ను పరిశీలించిన కలెక్టర్

**– నిర్మల కాంతి వెస్లే తో కలిసి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్ల పరిశీలన..**
**– ఆలియాబాదు, ఎల్లంపేట్ మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగానిర్వహించాలి కలెక్టర్ మను చౌదరి ...**

**మేడ్చల్ జిల్లా.ఫిబ్రవరి 10. భారతీయ వెలుగు**
మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో ఎన్నికలకు ఉపయోగించే సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ను సాధారణ ఎన్నికల పరిశీలకులు నిర్మల కాంతి వెస్లే తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు.



మంగళవారం మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతో పాటు స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి, సిబ్బందిని పోలింగ్ బూతులకు నిర్ణీత సమయంలో చేరుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.



ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందిని కోరారు . స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ సెంటర్లకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రతి కౌంటింగ్ టెబుల్స్ దగ్గర సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రత్యేక క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10 భారతీయ వెలుగు .**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఆలియాబాద్ మూడు చింతలపల్లి ఎల్లంపేట మున్సిపాలిటీలలో ఓటర్లుగా నమోదు అయి ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రత్యేక క్యాజువల్ లీవ్ (రాజూవఎఖ్రుశ్రీ ఝుంబుఖ్రుశ్రీ ూమ్ఘుజవ) మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజైన తేదీ 11.2.2026న ఓటు హక్కు కలిగి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రత్యేక క్యాజువల్ లీవ్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటర్లుగా ఉన్న ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు

## మద్యం మత్తులో రూ.12 కోట్ల కారుతో బీభత్సం...



**ఉత్తరప్రదేశ్ కాన్పూర్ ప్రతినిధి ఫిబ్రవరి 10 భారతీయ వెలుగు**
ఉత్తరప్రదేశ్ కాన్పూర్లో రూ.12 కోట్ల ఖరీదైన లంబోర్గిని కారు బీభత్సం సృష్టించింది. ఓవర్ స్పీడ్తో దూసుకెళ్లి రోడ్డుపై ఆటో, బైక్ను ఢీకొట్టి పాదచారులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు గాయపడ్డారు. బైక్ పై ఉన్న ఓ వ్యక్తి 10 మీటర్ల దూరం ఎగిరిపడ్డాడు. ప్రమాదానికి కారణమైన లంబోర్గిని కారు నడిపిన వ్యక్తిని బిలియనీర్, పొగాకు వ్యాపారవేత్త కెకె మిశ్రా కుమారుడు శివం మిశ్రాగా పోలీసులు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు శివం మిశ్రాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బిఆర్ఎస్ లో నుంచి కాంగ్రెస్ లో చేరిన జానకీరాం



**మెదక్ ప్రతినిధి భారతీయ వెలుగు**
మెదక్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 27వ వార్డుకు చెందిన జానకిరామ్ మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బిఆర్ఎస్ లో నుంచి కాంగ్రెస్ లో చేరడం పట్ల ఎమ్మెల్యే ఆయనను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులను కడుపులో పెట్టి కాపాడుకుంటామని, పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూళ్లకు సెలవులు

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేలు స్కూళ్లలో చదివే విద్యార్థులకు వరుస సెలవులు వచ్చాయి. ఎందుకంటే ఈ వారంలో వరుసగా నాలుగు రోజుల పాటు స్కూల్‌లకు సెలవులు ఉండే అవకాశం ఉంది. ఈ సెలవులు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా కేవలం కొన్ని జిల్లాలో మాత్రమే ఉండనున్నాయి. ఎందుకంటే రాష్ట్రంలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోజు ఎన్నికల పక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు రాష్ట్రంలో ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూల్‌లకు సెలవులు ప్రకటించారు. దీంతో ఈసీ అధికారులు ఫిబ్రవరి 11న ఆయా ప్రాంతాల్లోని స్కూళ్లకు సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన ఒక రోజు తర్వాత రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ జరగనుంది. ఓట్ల లెక్కింపు పక్రియ అనేది పోలింగ్ జరిగిన ప్రాంతాల పరిధిలోని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్‌లో నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ నిర్వహించే స్కూల్‌లకు ఆరోజు అధికారులు సెలవులు ప్రకటించనున్నారు. ఈ పక్రియ ముగిసిన మరుసటి రోజు అంటే ఫిబ్రవరి 14న రెండో శనివారం, ఫిబ్రవరి 15న ఆదివారం ఎలాగో హాలీడే కావడంతో వరుసగా రెండ్రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్‌లకు సెలవులు ఉండనున్నాయి. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈ వారంలో నాలుగు రోజులు పాటు సెలవులు దొరకనున్నాయి.

## ఎన్నికల ప్రాంతాల్లో నేడు సెలవు

**– ఓటు హక్కు వినయోగించుకునే వెసులుబాటు**
**– ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు వర్తింపు**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం పోలింగ్ రోజును సెలవుగా ప్రకటించింది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు సెలవు వర్తించనుంది. అంతేకాకుండా, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు ఈ సెలవు వర్తించనుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మాత్రమే ఈ సెలవు వర్తించనుంది. తెలంగాణ వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 12,930 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

## పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన సిపి



**భారతీయ వెలుగు ఢజనగాం జిల్లా**
రేపు జరిగే మున్సిపల్ నేపథ్యంలో స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు.

ఈ సందర్భంగా పోలింగ్ సామగ్రి పంపిణీ జరుగుతున్న తీరుపై పోలీస్ సంబంధిత అధికారులను వివరాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ఇదే కళాశాలలో ఏర్పాటు ఎన్నిక లెక్కింపు కేంద్రాలతో పాటు,బ్యాలేట్ బాక్స్‌లను భద్రపరిచే స్ట్రాంగ్ రూంలను పోలీస్ కమిషనర్ అడిషినల్ కలెక్టర్ పింకేష్ కుమార్,వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలసి పరిశీలించారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు జరిగే కేంద్రంలో చేయాల్సిన ఏర్పాట్లపై పోలీస్ సంబంధిత రెవేన్యూ అధికారులకు పలు సూచనలు చేయగా,లెక్కింపు సజావుగా కోనసాగేందుకు తీసుకోవాల్సిన ముందస్తూ జాగ్రత్త చర్యలపై పోలీస్ కమిషనర్ ఘన్పూర్ ఏసిపి భీం శర్మకు అదేశాలు జారీచేసారు.అదే విధంగా బ్యాలెట్ బాక్స్‌లను భద్రపర్చే స్ట్రాంగ్ రూంలను సైతం పోలీస్ కమిషనర్ పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రేపు జరిగే ఎన్నికలను సజావుగా,ప్రశాంతవంతమైన వాతవరణం నిర్వహించేందుకుగా అధికారులందరు సన్నద్ధం కావాలని,ఎవరైన ఎన్నికల నియమాలను అత్రికమించకుండా జాగ్రత్త పడాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను అదేశించారు.పోలీస్ కమిషనర్ వెంట స్థానిక ఏసిపి అనంతయ్య , ఇన్స్‌స్పెక్టర్లు వేణు,శ్రీనివాస్ రెడ్డి,చంద్రమోహన్ తో పాటు ఎస్.ఐలు ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

## 108 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన అధికారులు





**గజ్వేల్ ఫిబ్రవరి 10, భారతీయ వెలుగు**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన 108 102, 1962 అంబులెన్స్ వాహనాన్ని మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ బోయిని సంపత్. ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా అత్యవసర సమయంలో వినియోగించే పరికరాల పనితీరును, సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి వారు పలు సూచనలు, సలహాలు చేశారు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తక్షణ చర్యలు తీసుకుంటానని చెప్పారు అత్యవసర సమయాల్లో అతి తక్కువ సమయంలో అందరికీ అంబులెన్స్ అందే విధంగా పనిచేయాలని సూచించారు. విధులలో ఉన్న సిబ్బంది చక్రపాణి, ఆరోగ్యం, శ్రీనివాస్ ,రఘుపతి,లక్ష్మణ్ ,బాలయ్య లు పాల్గొన్నారు

## మాదాపూర్ ఎస్సైని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ

» రూ. 50 వేలు లంచం తీసుకుంటు ఏసీబీ కి చిక్కిన అవినీతి చేప




**హైదరాబాద్ క్రైం బ్యూరో పిబ్రవరి 10 భారతీయ వెలుగు**
మాదాపూర్ ఎస్సై వినయ్ ని అదుపులోకి తీసుకున్న ఏసీబీ రూ. 50 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు నగదును సీజ్ చేసిన అధికారులు హైదరాబాద్ లో మరో అవినీతి పోలీసు అధికారిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మాదాపూర్ ఎస్సై వినయ్ ఈరోజు రూ. 50 వేలు లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్ అయ్యారు. వివరాల్లోకి వెళితే, ఓ కేసు విషయంలో సహకారం అందిస్తానంటూ ఫిర్యాదుదారుడి నుంచి వినయ్ రూ. 50 వేలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఫిర్యాదుదారుడి నుంచి లంచం డబ్బులు తీసుకుంటున్న తరుణంలో ఏసీబీ అధికారులు ఎంట్రీ ఇచ్చారు. ఎస్సైని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నగదును సీజ్ చేశారు. ఎస్సై వినయ్ ని అదుపులోకి తీసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎన్నికలతో సంబంధం లేకుండా..అభివృద్ధి, సంక్షేమం  కొనసాగిస్తున్నాం

» మధుయాష్కీ , సారథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం లో రెండేళ్లలోనే వందల కోట్ల అభివృద్ధి: మంత్రి శ్రీధర్ బాబు

» ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో కలిసి 45 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు ..







**ఎల్బీ నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 10 భారతీయ వెలుగు**

ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ మా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మేము జవాబుదారితనంతో పనిచేస్తున్నాం.. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో బాధ్యతతో పనిచేస్తున్నాం..' ఐటీ, ఇండస్ట్రియల్ శాఖ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం సుమారు 45 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు మంత్రి శ్రీధర్ బాబు టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి బొగ్గారపు దయానంద్ జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ , కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి బానోతు సుజాత నాయక్ , రాగుల వెంకటేశ్వర్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నగరంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సదుపాయాలను మెరుగుపరుచుతున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా బ్రిడ్జిల నిర్మాణం, ఫ్లైఓవర్ల నిర్మాణం, నాలాల విస్తరణ చేపడుతున్నట్లు వివరించారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు అవసరమైన చోట్ల బ్రిడ్జిలను నిర్మిస్తున్న తీరును వివరించారు.గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ప్రతి నెల రూ. 6700 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని, ఆ డబ్బులను ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తే ప్రజలకు ఎంతో మేలు జరిగేది అన్నారు. బీఆర్ఎస్ లో మాదిరిగా కాకుండా ప్రతి నెలా మొదటి రోజునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో మధుయాష్కీ నేతృత్వంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అభినందించారు. ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో రూ. 760 కోట్ల నిధులతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. వారు అడిగిన ప్రతి అభివృద్ధి పనిని చేసి పెట్టినట్లు వివరించారు. గతంలోనూ ఇళ్ల నిర్మాణం చేపట్టి వనస్థలిపురం లాంటి టౌన్షిప్ లను నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ఇప్పుడు కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదలకు ఇంటి వసతి కల్పిస్తున్నట్లు వివరించారు. వనస్థలిపురంలో మినీ ఆడిటోరియం నిర్మాణం చేపడతామని త్వరలో సీఎంతో శంకుస్థాపన చేయిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనస్థలిపురం డివిజన్లో 5 కాలనీలలో కమ్యూనిటీ హాల్ లో నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.మధుయాష్కి గారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ 5 ఏళ్ల పాలనలో ఎల్బీనగర్ నియోజకవర్గం లో కేవలం ఉప్పల్, ఎల్బీనగర్లో రూ. 400 కోట్ల నిధులతో మాత్రమే అభివృద్ధి చేపట్టగా.. కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనలో రూ. 760 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసిన ఘనత తమదన్నారు. స్థానిక ఎమ్మెల్యే తాను రౌడీయిజం చేస్తే ఎవరూ ఉండరని చెప్పుకుంటున్నట్లు తెలిసిందని.. కానీ ఆయనకు చెడ్డీ లేని రోజుల్లో తాను, పట్నం మహేందర్ రెడ్డి కాలేజీ రోజుల్లోనే అవన్నీ చేసామని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తాము ఎవరిపైనా రాజకీయ కక్ష సాధింపులకు, అక్రమ కేసులను ప్రోత్సహించడం లేదని గుర్తు చేసుకోవాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్దే ధ్యేయంగా ముందుకెళు న్నామని వివరించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు . కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి రాగుల వెంకటేశ్వర్ రెడ్డి సుజాత నాయక్ మాట్లాడి ఐదేళ్ల కాలంలో తాము చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు.

కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్ , మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ ముద్దగోని లక్ష్మీ ప్రసన్న పీసీసీ ప్రధాన కార్యదర్శులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా, పృధ్వి చోదరి, పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ యోగేశ్వర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్ , శశిధ రెడ్డి , శ్రీపాల్ రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్ మకుటం సదాశివుడు, కుట్ల నర్సింహా యాదవ్ , చెన్నగోని రవీందర్, మంజులా రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , నేలపాటి రామారావు గారు, బుడ్డ సత్యనారాయణ, గణేష్ నాయక్ , దేవాలయ కమిటీల ధర్మకర్తలు కంచర్ల కవిత,ఓరుగంటి నరేష్ , దుర్గా రెడ్డి , తోకటి కిరణ్ , దిండు ప్రవీణ్ గారు, బండిగారి శ్రీనివాస్ , విష్ణువర్ధన్ రెడ్డి, నాగరాజు , భవాని శంకర్ , మహిళా కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి , మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్ శాలిని ప్రేమ్ నాథ్ నాయకులు బద్రీనాథ్ , కందికంటి శ్రీధర్ గౌడ్ దేరంగుల కృష్ణ ,ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్ , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, గణేష్ రెడ్డి భీమిడి రామకృష్ణారెడ్డి బబ్బురి ఆనంద్ శశిధర్ రెడ్డి, శ్రవణ్ గుప్తా దాము మహేందర్ యాదవ్ కొండోజు శ్రీనివాస్ , ప్రవీణ్ రెడ్డి, చిరంజీవి, రవీందర్ గౌడ్ మెట్టు రవి సాయి నికేష్ , వినయ్ పాల్ రెడ్డి వసంత అనసూయ, లతా గౌడ్, మమత రోజా రెడ్డి మణి వినయ్ పటేల్ బొగ్గారపు శరత్ వరుణ్ జగన్ యాదవ్ , వేములయ్య గౌడ్ వేణు గౌడ్ జహంగీర్ బాబు నాగార్జున రెడ్డి ఉరిపక్క రవి షేక్ షాకీర్, రిజ్వాన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేబుల్ జర్నలిస్టుల జేఏసీ ఆధ్వర్యంలో

# ఐ అండ్ పి ఆర్ ముట్టడి..

- కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్స్ ఇవ్వాల్సిందే: జర్నలిస్టు సంఘాల నేతలు
- ధర్నా.. ముట్టడి కార్యక్రమానికి మద్దతిచ్చిన జర్నలిస్టు యూనియన్ సంఘాలు..
- కేబుల్ జర్నలిస్టులకు కార్డు జారీ చేయకపోతే హైకోర్టును ఆశ్రయిస్తాం.. మారుతి సాగర్
- కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటెషన్లు ఇవ్వాల్సిందే.. విరహత్ అలీ..
- కేబుల్ ఛానల్ లకు పాత పద్ధతిలోని అక్రిడిటెషన్లు ఇవ్వాలి.. మామిడి సోమయ్య..
- అక్రిడిటెషన్ కార్డులు తగ్గిస్తే ఊరుకునేది లేదు.. ఆనం చిన్ని వెంకటేశ్వర్లు..
- అక్రిడిటెషన్ కమిటీలో కేబుల్ జర్నలిస్ట్ కు అవకాశం కల్పించాలి.. భరత్ శర్మ
- సమాచార భవన్ వద్ద కేబుల్ ఛానల్ జేఏసీ నిరసన. ధర్నా..







**హైదరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 10 భారతీయ వెలుగు**

కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని జర్నలిస్టు సంఘాల నేతలు స్పష్టం చేశారు. కొత్త జీ.ఓ లో కేబుల్ చానెల్స్ కు ఐ అండ్ పి ఆర్ లో అక్రెడిటేషన్లను పూర్తిగా తొలగించడాన్ని నిరసిస్తూ కేబుల్ ఛానల్స్ జర్నలిస్టుల జేఏసీ, జర్నలిస్టు సంఘాల నేతలు మంగళవారం ఐ అండ్ పీఆర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ముట్టడిలో పాల్గొన్న టీయుడబ్ల్యు జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ మాట్లాతూ గత ప్రభుత్వ హయాంలో జీ.ఓ 239 ప్రకారం కేబుల్ ఛానెల్స్ కు ఇచ్చిన విధంగా హైదరాబాద్ లో ఐ అండ్ పి ఆర్ ద్వారా 12, ప్రసారాలు జరిగే జిల్లాల్లో 4 అక్రెడిటేషన్స్ కార్డులు ఇవ్వాల్సిందే అన్నారు. టెలివిజన్ రంగంలో కేబుల్ ఛానెల్స్ ది కీలకపాత్ర అన్నారు. అలాంటి వారికి అక్రెడిటేషన్స్ తొలగించడం శోచనీయం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయగా ఇప్పుడు వాటి సంఖ్యను 10 వేలకు పరిమితం చేయడానికి కుట్ర జరుగుతుందన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు కార్డులు జారీ చేయకపోతే అవసరమైతే హై కోర్టు ను వారి తరుపున ఆశ్రయించడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. జీ.ఓ 252, సవరణ జీ.ఓ 103 లో కేబుల్ ఛానెల్స్ కు అసలు ప్రాధాన్యతని ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఈ టియుడబ్ల్యూజే- ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కేబుల్ ఛానల్ వ్యవస్థ గ్రామీణ పట్టణ ప్రాంతాలకు విస్తరించి ప్రభుత్వ కార్యక్రమాలను సంక్షేమ అభివృద్ధి పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో తమ వంతు కృషి చేస్తున్నాయని, అలాంటి కేబుల్ జర్నలిస్టులకు అక్రిడిటెషన్లు అందించడం విషయంలో రాష్ట్రస్థాయిలో అన్యాయం జరుగుతుందన్నారు కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటానని విరహత్ అలీ పేర్కొన్నారు. టియుడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సౌమ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ ఛానల్ లపై జరుగుతున్న ప్రభుత్వ కక్షపూరిత వివక్ష చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు మీడియా అక్రిడిటెషన్ల జీవో 252 ను సవరించి కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు పాత పద్ధతిలోనే అక్రిడిటెషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు

కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టులకు సంఘీభావంగా పాల్గొన్న తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్ మాట్లాడుతూ జీ.ఓ 252 కేబుల్ ఛానెల్స్ కు తీవ్ర అన్యాయం చేసింది అన్నారు. టెలిజన్ చట్టాన్ని రూపొందించిందే కేబుల్ ఛానెల్స్ ను ఆధారం చేసుకొని అని, అలాంటి ఛానెల్స్ కు అక్రెడిటేషన్స్ తొలగించడం విచారకరం అన్నారు. జీ.ఓ 239 ప్రకారం గత పదేళ్లుగా కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టులు పొందిన అక్రెడిటేషన్స్ ను ఇప్పుడు ఎందుకు తొలగించారని రమణ కుమార్ ప్రశ్నించారు. కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు. ఆనం చిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో టీవీ ఛానల్ జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని తాము ఇప్పటికే పలుమార్లు మంత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, జిఓ సవరించి కేబుల్ ఛానల్ లకు విధించిన కొత్త నిబంధనలు సలరించి గతంలో మాదిరిగా అక్రిడిటెషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు జెఎసి నాయకులు భరత్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను వెంటనే సవరించాలని ప్రతి జిల్లా కేంద్రంలో కేబుల్ ఛానల్ ఆఫీస్ స్టూడియో ఉండాలన్న నిబంధనలు తొలగించాలని, డిమాండ్ చేశారు సవరణ జీవోలో రాష్ట్ర జిల్లా స్థాయి మీడియా అక్రిడిటెషన్ కమిటీలో కేబుల్ చానల్స్ జర్నలిస్టుల నుంచి ఒక ప్రతినిధికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీయూ డబ్ల్యూ జే రాష్ట్ర కోశాధికారి పి.యోగనంద్, కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టు జేఏసీ నేతలు కాచం సత్యనారాయణ, కడకంచి వెంకటేశ్, భరత్, చలపతి, బ్రహ్మం, బొమ్మ అమరెందర్,శివ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మిస్సింగ్ కేసులు.. 'సుప్రీం' కీలక ఆదేశాలు

ఈ ఘటనల వెనుక ఏదైనా ప్యాట్రన్ ఉందా? లేదా యాదృచ్ఛికంగా జరిగాయా? అనేది నిర్ధరించాలని సూచించింది. కిడ్నాపర్ల నుంచి రక్షించిన పిల్లలను ఇంటర్వ్యూ చేసి, వాటి వెనుక ఎటువంటి ముఠాలు ఉన్నాయో తెలుసుకోవాలని పేర్కొంది. ఈమేరకు అన్ని రాష్ట్రాల నుంచి డేటాను సేకరించాలని చెప్పింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేసింది.కాగా కొన్ని రాష్ట్రాలు తప్పిపోయిన పిల్లల సమాచారం ఇస్తున్నాయని.. మరికొన్ని రాష్ట్రాలు మాత్రం ఈ డేటాను పంచుకోవడానికి నిరాకరిస్తున్నాయని కేంద్రం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ.. అవసరమైతే సమాచారాన్ని అందించని రాష్ట్రాల విషయంలో కఠిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. ఈ విషయంలో కేంద్రానికి సహకరించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సమాచారాన్ని సేకరించడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన అధికారిని నియమించాలని సూచించింది. అదృశ్యమైన పిల్లల కేసులను పర్యవేక్షించడానికి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న పోర్టల్ లో అన్ని రాష్ట్రాల మిస్సింగ్ వివరాలను అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించింది.

## నరవణె పుస్తకం.. ఒక్క కాపీ కూడా పబ్లిష్ కాలేదు: పెంగ్విన్

ఈ బుక్ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టడంపై ఇప్పటికే కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా స్పందించింది. నరవణె పుస్తకం ఒక్క కాపీ కూడా ఇంకా ప్రచురితం కాలేదని వెల్లడించింది. అనధికారిక కాపీలు మాత్రమే ప్రచారంలో ఉన్నాయని తెలిపింది."నరవణె రాసిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పుస్తకం ప్రచురణ హక్కులు కేవలం మాకు మాత్రమే ప్రత్యేకంగా ఉన్నాయి. ఈ బుక్‌ను ఇప్పటివరకు మేం ప్రింట్ చేయలేదు. డిజిటల్ ఫార్మాట్‌లోనూ అందుబాటులో లేదు. దీన్ని ఏ రూపంలోనూ మేం పంపిణీ చేయలేదు. బహిర్గతపర్చలేదు. ప్రస్తుతం ఈ బుక్ ప్రింట్, డిజిటల్, పీడీఎఫ్ రూపంలో పంపిణీలో ఉంటే గనుక.. అది పూర్తిగా మా సంస్థ కాపీరైట్ హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుంది. వాటిని వెంటనే స్వాధీనం చేసుకోవాలి. దీనిపై మేం న్యాయపరంగా చర్యలు తీసుకుంటున్నాం" అని పెంగ్విన్ స్పష్టం చేసింది.

సామాజిక మాధ్యమాల్లో నరవణె పుస్తకం

ఈ పుస్తకం సోషల్ మీడియా వేదికలు, ఆన్‌లైన్ వార్తాసంస్థల ద్వారా ప్రచారంలో ఉండటాన్ని తీవ్రంగా పరిగణించిన దిల్లీ పోలీసులు సోమవారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పెంగ్విన్ ర్యాండమ్ హౌస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రచురణకు ముందు రూపొందించిన పీడీఎఫ్ ప్రతి కొన్ని వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉందని తెలిసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే పెంగ్విన్ సంస్థ దీనిపై స్పష్టతనిచ్చింది.

చైనా దళాలతో భారత బలగాల ఘర్షణకు సంబంధించి వివాదాస్పద విషయాలను ప్రస్తావిస్తూ నరవణె రాసిన ఈ పుస్తకానికి రక్షణ మంత్రిత్వశాఖ నుంచి ప్రచురణ అనుమతి లభించలేదు. అయినప్పటికీ దీన్ని ఇటీవల ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభకు తీసుకురావడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పుస్తకాన్ని ప్రధానికి అందిస్తానంటూ రాహుల్ పేర్కొనడం సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగించింది.

## పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్

: ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. ఏపీలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల అనుమతులు, ఆర్థిక సాయం, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల భవిష్యత్, తాగునీటి భద్రతకు ఇవి ఎంతో ముఖ్యమని సీఎం వివరించారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై పెండింగ్‌లో ఉన్న అంశాలతో పాటు, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపైనా ముఖ్యమంత్రి సవివరంగా చర్చించారు. సీఎం చంద్రబాబు ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్య అంశాలను ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్‌ను శాశ్వతంగా ఎత్తివేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ ఆర్డర్ వల్ల ప్రాజెక్టు అమలులో తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయని వివరించారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు వల్ల పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలన్నారు. అలాగే ఫేజ్-ఎఎ పనులకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఫేజ్-ఎఎలో భూసేకరణ, పునరావాసం, రక్షణ కట్టలు వంటి పనులు చేపట్టాల్సి ఉందని, దీనికి అదనంగా సుమారు రూ.32,000 కోట్ల నిధులు అవసరమని ముఖ్యమంత్రి తెలిపారు.

÷రిళిదావరి వరద జలాలను వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో ప్రతిపాదిత పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపైనా చర్చ జరిగింది. తాగు, సాగునీరు, పరిశ్రమల అవసరాలు తీర్చే కీలక ప్రాజెక్టుగా చెప్పుకొచ్చారు సీఎం. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా దీనికి అనుమతులు మంజూరు చేసి సాంకేతిక, ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య వంశధార నీటి వివాదం పరిష్కారించాలని కోరారు. వంశధార నీటి వివాద ట్రిబ్యునల్ (వీడబ్ల్యుడీటీ) తుది నివేదికను వెంటనే గెజిట్‌లో ప్రచురించాలని, దీని ఆధారంగా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని ముఖ్యమంత్రి విన్నవించారు.

# అంగరంగ వైభవంగా టిఆర్ఎస్ నేత గోగికార్ శివకుమార్ జన్మదిన వేడుకలు

- జన్మదినం సందర్భంగా  కాప్రా డివిజన్‌లో విస్తృత సేవా కార్యక్రమాలు
- పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు





**కాప్రా ప్రతినిధి ఫిబ్రవరి 10 భారతీయ వెలుగు**

కాప్రా డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ప్రజాసేవలో నిరంతరం ముందుండే గోగికార్ శివకుమార్ జన్మదిన వేడుకలు అందరంగా వైభవంగా కన్నుల పండుగ అభిమానులు నిర్వహించారు.. జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన సేవా కార్యక్రమాలు ఘనంగా విజయవంతమయ్యాయి

ఈ సందర్భంగా గాంధీనగర్‌లో 300 మందికి, కాప్రా ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో 400 మందికి, అలాగే వంపుగూడ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 300 మందికి చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సేవా కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమశేఖర్ రెడ్డి గారు, కాప్రా డివిజన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్ , ఉప్పల్ మైనారిటీ లీడర్ బద్రుద్దీన్ టిఆర్ఎస్ నాయకుడు రాగి ఎట్లా కృష్ణ( కిట్టు) అలాగే ఇతర నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గోగికార్ శివకుమార్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా కాప్రా డివిజన్ ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తానని తెలిపారు.. కార్యక్రమంలో శివకుమార్ అభిమానులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కనుమరుగవుతున్న బాల్యం.... యంత్రాలవుతున్న మనుషులు!

మెదక్ జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి10( భారతీయ వెలుగు న్యూస్):-

సాంకేతికత పెరిగి లోకం అరచేతిలోకి వచ్చిన మాట వాస్తవమే కానీ, ఆ క్రమంలోనే పాత తరం నాటి మధుర జ్ఞాపకాలు, అనుబంధాలు కనుమరుగవుతున్నాయని ఒక నివేదిక హెచ్చరిస్తోంది. ఒకప్పుడు మట్టి వాసనతో, వీధి ఆటలతో గడిచిన బాల్యం, నేడు కేవలం స్మార్ట్‌ఫోన్ స్క్రీన్లకే పరిమితమవుతోంది.

- ప్రకృతికి దూరంగా నేటి తరం....

గతంలో వర్షం వస్తే కాగితం పడవలు చేయడం, బురదలో ఆడుకోవడం వంటివి పిల్లలకు పెద్ద సంబరం. కానీ ఇప్పుడు పిల్లలు వర్షాన్ని కిటికీలోంచి చూడటానికే పరిమితమవుతున్నారు. ప్రకృతిని అనుభవించే తీరిక, అవకాశం నేటి తరానికి లేకుండా పోతోంది.

### - కంచంలో ప్రేమమెనులో పిజ్జాలు...

వెలుగులో అప్పట్లో పచ్చడి మెతుకులైనా అమ్మమ్మ చేతి గోరుముద్దలతో పదిమంది కలిసి తినేవాళ్లం.





అందులోనే అసలైన అమృతం ఉండేది. కానీ నేటి కాలంలో ఆన్లైన్ ఆర్డర్లతో కడుపు నిండుతోంది తప్ప మనసు నిండటం లేదని వీడియో ఆవేదన వ్యక్తం చేస్తోంది. వెన్నెల కథలు వింటూ నిద్రపోయిన ఆ అనుభూతి ముందు ఏ ఏసీ కూలింగ్ సరిపోదని విశ్లేషించింది.

### - పెరిగిన సమాచారం తగ్గినఅనుబంధం...

ఒకప్పుడు ఒక ఉత్తరం వస్తే అది ఊరంతా కలిసి చదివేవారు. అందులో ఎమోషన్ ఉండేది నేడు వాట్సాప్ సందేశాలు క్షణాల్లో చేరుతున్నాయి కానీ, అందులో ప్రాణం ఉండటం లేదు. దూరం తగ్గినా మనసుల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి.

### - మనోధైర్యం లోపిస్తోంది....

నాడు గురువులు దండించినా, దెబ్బలు తగిలినా అది పిల్లల్లో క్రమశిక్షణను, ధైర్యాన్ని పెంచేది. కానీ వీడియో గేమ్స్ లో గెలుపోటములకు అలవాటు పడిన నేటి తరం, నిజ జీవితంలో చిన్న కష్టం వచ్చినా తట్టుకోలేక కుప్పకూలిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు ఆస్తులు సంపాదించే క్రమంలో మనం మానవత్వాన్ని, బంధాలను కోల్పోతున్నాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు, సెలవుల్లోనైనా పిల్లలను ఊర్లకు తీసుకెళ్లి మట్టిని తాకనివ్వండి. మనుషులతో కలవనివ్వండి. ఎందుకంటే బాల్యం ఒక్కసారే వస్తుంది, అది మిస్ అయితే మళ్ళీ తిరిగి రాదు.

# మున్సిపల్ ఎన్నికలకు మెదక్ పోలీసుల కట్టుదిట్టమైన భద్రత....

**- ఎన్నికల భద్రత కోసం ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్సులు...**

**- ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు....**

**- 163 బిఎన్ఎస్ఎస్ అమలు గుంపులు నిషేధం....**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి10( భారతీయ వెలుగు న్యూస్):-





మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మెదక్ జిల్లా పరిధిలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, తెలిపారు. మంగళవారం మెదక్ టౌన్ కేంద్రంలోని వేస్లీ కాలేజీ ప్రాంగణంలో మున్సిపల్ ఎన్నికల బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని సూచించారు. ఉదయం ప్రారంభం నుంచే ప్రతి పోలీసు సిబ్బంది తమ డ్యూటీ పోస్టులకు హాజరై, ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు.

మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల పరిధిలో 74 వార్డులు, 148 పోలింగ్ స్టేషన్లలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మొత్తం 686 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల భద్రతా చర్యలలో భాగంగా 17 రూట్లలో ఎస్ఐ స్థాయి అధికారులతో రూట్ మొబైల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. సీఐల ఆధ్వర్యంలో స్పెషల్ స్ట్రైకింగ్ టీమ్స్, నలుగురు డీఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్సులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా చర్యలు గమనించిన వెంటనే స్పందించి, పరిస్థితిని అదుపులోకి తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్సులు, వీడియో రికార్డింగ్ ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతంలో ప్రచార సామగ్రి, పార్టీ చిహ్నాలు, మొబైల్ ఫోన్లు తీసుకురావడం నిషేధమని స్పష్టం చేశారు. పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిస్థాయి నిషేధం ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో మద్యం, డబ్బుల పంపిణీ, ఓటర్లపై ఒత్తిడి, తప్పుడు ప్రచారాలు నిర్వహించిన వారిపై ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికలు జరుగుతున్న మున్సిపాలిటీల పరిధిలో బి న్ స్ స్ సెక్షన్ 163 అమల్లో ఉంటుందని, దీని ప్రకారం నలుగురికి మించి గుంపులుగా గుమికూడరాదని తెలిపారు. ఏదైనా అనుమానాస్పద చర్యలు గమనించినట్లయితే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి జిల్లా ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ఫిబ్రవరి 10, 2026:





2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల, జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో కమిషనర్ అన్వేష్ తో కలిసి ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి, సామాగ్రిని, సిబ్బందిని సురక్షితంగా కేటాయించిన ప్రకారం పోలింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందని, ఈసారి ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖతో పాటు అటవీ, ఆబ్కారీ శాఖ సిబ్బంది సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఫిబ్రవరి 20 వరకు సీసీఐ పత్తి కొనుగోళ్లు : జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్.

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పత్తి రైతులందరూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025--26 సీజన్‌కు సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా జిల్లాలో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నట్లు తెలిపారు.జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళు ఈ నెల 20-02-2026 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత గల రైతులు తమ పత్తిని సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని కోరారు.సీసీఐ ద్వారా ఇప్పటికే కొనుగోలు చేసిన పత్తికి సంబంధించి రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ కావడంలో కొంత ఆలస్యం జరిగిన విషయం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ చెల్లింపులు త్వరితగతిన రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.తేదీ 21-02-2026 నుండి జిల్లాలో సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేయబడతాయని తెలిపారు. కావున మిగిలిన కాలవ్యవధిని రైతులు సద్వినియోగం చేసుకొని తమ పత్తిని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి,





**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి

ఫిబ్రవరి 10, 2026:

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల మాత శిశు ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యాధికారులతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గర్భిణీలు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు పోషక ఆహారం, మందులు అందించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు సమయానుసారంగా అందించవలసిన టీకాలను తప్పనిసరిగా వేయాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని, అవసరం మేర సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెలవు రోజు అని ఓటు వేయకుండా ఇతర పనులకు వెళ్లొద్దు....

**- తప్పని సరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి....**

**- గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ నమోదు అయింది....**

**- మున్సిపాలిటీలలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి....**

**- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్.....**

మెదక్ జిల్లా, ప్రతినిధి,ఫిబ్రవరి10( భారతీయ వెలుగు న్యూస్):-



సెలవు రోజు అని ఇతర పనులకు వెళ్లకుండా మున్సిపాలిటీలో ఉన్న ప్రజలందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్కు అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజలందరూ పెద్ద ఎత్తున ఓటింగ్లో పాల్గొని 100% ఓటింగ్ను నమోదు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

దేశంలో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన రాజ్యాంగం ఉన్నందున దేశ ప్రధానమంత్రి కైనా సామాన్య వ్యక్తికైనా ఒకే ఒక ఓటు హక్కును కల్పించిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీటీవీ ,వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి భయం గాని ,పక్షపాతం గాని, రాగద్వేషాలు గాని ,ప్రలోభాలకు లోను కాకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అత్యంత పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 90 శాతం ఓటింగ్ నమోదయిందని, మున్సిపాలిటీలలో 100% ఓటింగ్ నమోదు కావాలని కోరారు.

# భక్తి చాటుకున్న మహేందర్: ఆలయ నిర్మాణం కోసం భారీ విరాళం





**●చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 10 మండలం

సేవా గుణం: ఆధ్యాత్మిక చింతనతో ఆలయ నిర్మాణానికి చేయూత.

విరాళం: ఆలయ కమిటీ సభ్యులకు నగదు/చందా రూపంలో (51000) అందజేశారు.

ప్రశంసలు: బొప్పి మహేందర్ ఉదారతను కొనియాడిన గ్రామస్తులు

దైవ చింతనతో పాటు సామాజిక బాధ్యతను చాటుకుంటూ మహేందర్ అనే భక్తుడు ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయాన్ని అందించారు. స్థానికంగా నిర్మిస్తున్న ఆలయ పనుల కోసం ఆయన నిర్ణయించిన 51000 మొత్తాన్ని చందాగా అందజేశారు.ఆలయ కమిటీ ప్రతినిధులను కలిసి, వారికి ఈ విరాళాన్ని అందజేస్తూ.. భగవంతుని సేవలో భాగస్వామి కావడం తన అదృష్టమని ఆయన పేర్కొన్నారు. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఇతరులకు స్ఫూర్తినిస్తాయని, గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తాయని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా మహేందర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయండి....

**- మెదక్ జిల్లా సీఐటీయు కోశాధికారి కె. నర్సమ్మ....**

మెదక్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి10(భారతీయ వెలుగు న్యూస్):-



ఫిబ్రవరి 12 తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కే నర్సమ్మ పిలుపునిచ్చారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వాటి స్థానం లో 4 లేబర్ కోడులను అమల్లోకి తెచ్చిందన్నారు.లేబర్ కోడులను రద్దు చేయాలని,ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని,విత్తన సవరణ చట్టం రద్దుచేయాలని,విద్యుత్ సవరణ బిల్లు ను ఆమోదం చేయవద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె జరుగుతుందని అన్నారు.మండలం లోనీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం,

**●మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
ఫిబ్రవరి 10, 2026:



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన పోలింగ్ నిర్వహణకు మంచిర్యాల జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 పోలింగ్ కేంద్రాలు, చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 36 పోలింగ్ కేంద్రాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఒక బృందానికి 1 పి.ఓ., 1 ఎ.పి.ఓ., 3 ఓ.పి.ఓ. ల చొప్పున రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా అధికారుల బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జోనల్, నోడల్ అధికారులు, పి.ఓ.లు, ఎ.పి.ఓ.లు, ఓ.పి.ఓ.లు, వీడియో, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెల్, ఇతర ఎన్నికల సంబంధిత సిబ్బందిని నియమించి, అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థుల తరపున నియమించబడిన పూర్తి స్థాయి ఏజెంట్ల సమన్వయంతో తప్పుడు ఓట్ల పోలింగ్ ను నివారించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ రోజున వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సమన్వయంతో భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల వ్యాసార్థం నిబంధన అమలులో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉండే అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు లభించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పోలింగ్ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి --

**●మున్సిపల్ ఎన్నికల నిర్వహిణకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు -**
**●జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 10






మహబూబాబాద్ జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ప్రజలు స్వేచ్ఛాయుతంగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల విధుల్లో సుమారు 750 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించి భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు ఆయన వెల్లడించారు.
మహబూబాబాద్ డిగ్రీ కళాశాలలో ఎన్నికల విధులకు హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నియమావళికి లోబడి ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ రోజు మాత్రమే కాకుండా, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్స్‌కు చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.
పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది తమకు కేటాయించిన కేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ అధికారి తన స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించే చిన్న సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని స్పష్టం చేశారు.
పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తదితర వస్తువులు తీసుకువెళ్లడం పూర్తిగా నిషేధమని, పోలింగ్ బూత్‌లలో సెల్ఫీలు దిగడంపై కఠిన నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల 100, 200 మీటర్ల పరిధిలో అనధికార వ్యక్తులు ఉండరాదని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఎన్నికలు జరుగుతున్న అన్ని మున్సిపాలిటీల పరిధిలో బి ఎం ఎస్ ఎస్ సెక్షన్ 163 (పాత సెక్షన్ 144) అమల్లో ఉంటుందని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. మొబైల్ రూట్ టీమ్‌లు ఎలాంటి సంఘటన జరిగినా తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.
ఎన్నికలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్ కోరారు.

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
ఫిబ్రవరి 9, 2026:



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను జిల్లాలో విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో లీడ్ డిస్ట్రిక్ట్ మేనెజర్ తిరుపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు, ఆర్. సెటి డైరెక్టర్ ఆశిష్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లతో కలిసి కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 13వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు-2026 కార్యక్రమం ద్వారా ప్రజలకు కె.వై.సి. మోసం, మనీమ్యూల్, ఫస్ట్ స్టెప్ టు సేఫ్ బ్యాంకింగ్ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు కె.వై.సి. ప్రాముఖ్యత, మోసాలు, డిజిటల్ అరెస్ట్ అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వారోత్సవాలలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని బ్యాంకుల మేనేజర్ల ఆధ్వర్యంలో 118 సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు స్వయం సహాయక సంఘాలు, రైతులు, ఖాతాదారులు, మహిళలు, వృద్ధులు, పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయం:
## పెద్దవీడు గ్రామ సభలో కీలక నిర్ణయాలు

చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ భారతీయ వెలుగు న్యూస్



పెద్దవీడు షాబాద్ మండలం రంగారెడ్డి జిల్లా న్యూస్ ఫిఫ్రవరి 10రి
కొత్తగా వచ్చినటువంటి కార్యదర్శికి ఘన స్వాగతం
పెద్దవీడు గ్రామానికి కొత్తగా వచ్చిన గ్రామ పంచాయతీ కార్యదర్శి ( సింధు గౌరీ ) కి సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు సాదరంగా స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి అందరితో కలిసి పనిచేస్తానని చెప్పారు. పెద్దవీడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈరోజు సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ అత్యంత ఉత్సాహంగా జరిగింది. గ్రామంలోని మౌలిక వసతుల కల్పన, ప్రధానంగా పారిశుద్ధ్యం మరియు తాగునీటి సమస్యలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

**మోరీలు (మురుగు కాలువల) గురించి:**

గ్రామంలోని మురుగు కాలువలు (మోరీలు) పూడిక పేరుకుపోయి ఉన్నాయని, దీనివల్ల దోమల బెడద పెరుగుతోందని గ్రామస్థులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సర్పంచ్, తక్షణమే మోరీలను శుభ్రం చేయిస్తామని, అవసరమైన చోట కొత్త కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలియజేశారు.

**నల్లాల (ట్యాబ్స్) మరమ్మతులు:**

ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యమని, అందులో భాగంగా పాడైపోయిన నల్లాల ట్యాబ్ లను వెంటనే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. నీటి వృధాను అరికట్టాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారితో పాటు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప్పసర్పంచ్, పాలకవర్గం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనారు.

# గ్రామ అభివృద్ధి ప్రత్యేక ధ్యేయం....

**- సర్పంచ్ దేవన్న గారి శేఖర్....**

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి10
( భారతీయ వెలుగు న్యూస్):-



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దేవన్న గారి శేఖర్ తోపాటు గ్రామ వార్డు మెంబర్లు కొల్చారం గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా గ్రామంలో ఎటువంటి సమస్యలు లేకుండా ముందుకు వెళ్ళామని ఒక ప్రకటనలో తెలిపారు కొల్చారంలోని వీరభద్ర కాలనీ మరియు సాకలి మంగలి వాడల్లో నూతనంగా బోరు బోరు మోటార్లను కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు కొల్చారం గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవన్న గారి శేఖర్ ఉప సర్పంచ్ రాణి గోపి వార్డు మెంబర్స్ కృష్ణ అంజనిపుత్ర వనమాల శ్రీధర్ డాక్టర్ బాలరాజు మరియు దేవన్న గారి ప్రశాంత్ సంతోష్ సిద్దు రాజం గారి సురేష్ అలీ ఆకుల సిద్ధ రాములు స్వామి తదితర కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాల్య వివాహరహిత భారత దేశమే లక్ష్యం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమూద్ అబ్దుల్ రఫీ.

మహబూబాబాబాద్ జిల్లా ప్రతినిధి
భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 10



మహబూబాబాబాద్ జిల్లా లో
బాల్య వివాహాలు లేని సమాజమే లక్ష్యంగా బాల్య వివాహ రహిత భారతదేశం క్యాంపెయిన్ ఒక ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ?బాల్య వివాహాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'షేర్'స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రత్యేక చైతన్య రథాన్ని (అవేర్‌నెస్ వ్యాన్) జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మంగళవారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు.?ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ... బాల్యవివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాన్ని ప్రోత్సహించిన వారికి కఠిన శిక్షలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో ఇప్పటికి నివారించలేకపోతున్నామన్నారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, వారి విద్యావకాశాలు కోల్పోతారని, దీనిపై తల్లిదండ్రుల్లో మార్పు రావాలన్నారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శాలిని షాకెల్లి మాట్లాడుతూ.. షేర్ స్వచ్ఛంద సంస్థ తలపెట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న 'షేర్' సంస్థ ప్రతినిధులు వసుంధర మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలనే ధ్యేయంగా జిల్లావ్యాప్తంగా ఈ ప్రచార రథం జిల్లాలోని మారుమూల గ్రామాలు, తండాలలో పర్యటించి, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను, చట్టపరమైన శిక్షలను ప్రజలకు వివరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి ఏ కృష్ణ తేజ్ ప్రభుత్వ న్యాయవాదులు టి. నగేష్ కుమార్, సునీత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి వెంకటయ్య, న్యాయవాదులు వై చెన్న మల్లారెడ్డి, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి రాజ్ కృష్ణ, మరియు న్యాయశాఖ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్ శ్రీలత, హిమబిందు,ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిది
ఫిబ్రవరి 10, 2026:



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, దుకాణాలు, కర్మాగారాలకు పోలింగ్ రోజున ఆయా సంస్థలలో పని చేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా వేతనంతో కూడిన సెలవు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలకు స్థానిక సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు, కౌంటింగ్ రోజున వినియోగించే ప్రభుత్వ భవనాల విద్యా సంస్థలకు పోలింగ్ నిర్వహణ కోసం స్థానిక సెలవులు ఉపయోగించబడతాయని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థిపై తోటి విద్యార్థి దాడి,

**ముక్కు మీద కొట్టడం వల్ల ముక్కు విరగడం జరిగింది తీవ్రంగా గాయపడ్డ వెంకటేష్,**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన శ్రీ గాదా వెంకట్ పదవ తరగతి చదువుతుండగా అదే స్కూల్లో సకినాల శివ అనే తోటి విద్యార్థి వెంకట్ పై అకారణంగా దాడి చేసి గాయపరచగా గాయపడిన వ్యక్తి తల్లిదండ్రులు స్కూలుకు వచ్చేదాకా హాస్పిటల్కు తీసుకెళ్లని స్కూల్ యాజమాన్యం అతని తల్లిదండ్రులు వెంటనే హాస్పిటల్కు తరలించి ట్రీట్మెంట్ జరిపించారు ఇంత జరుగుతున్నా స్కూల్ ఉపాధ్యాయులు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు దీనిపై స్కూల్ ఉపాధ్యాయులపై మరియు దాడి చేసిన వ్యక్తిపై వెంటనే కేసులు పెట్టాలని అలాగే విద్యార్థికి హాస్పిటల్లో జరుగుతున్న ట్రీట్మెంట్ ఖర్చులు గాని అతని పూర్తి ట్రీట్మెంట్ ఉపాధ్యాయులు మరియు దాడి చేసిన వ్యక్తి కట్టించాలని బాధితుని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు

## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి
ఫిబ్రవరి 10, 2026:



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియలో మున్సిపల్ పరిధిలో ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల ఉద్యోగులు పోలింగ్ రోజున ప్రత్యేక సాధారణ సెలవు సద్వినియోగం చేసుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**ఎన్నికల సజావుగా జరుగుటకు ప్రజలు సహకరించాలి**
**ఉదయం 7.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఎన్నికలు**
**ఏదేని గుర్తింపు కార్డుతో పోలింగ్ బూతుకు రావాలి**
**ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**





సూర్యాపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, జిల్లాలో సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలో ఉదయం 7.00 గంటల నుండి పోలింగ్ ప్రారంభం అయి సాయంత్రం 5.00 గంటలకు ముగుస్తుందని తెలిపారు

ఈ నెల 11వ, తేది (బుధవారం) రోజున ఎన్నికల జరగనున్న సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకు నేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చే సమయంలో గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి అనగా ఓటర్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, ఫోటో కూడిన పోస్టు ఆఫీసు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్ పోర్టుతో జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, దివ్యాంగుల గుర్తింపు కార్డు అలాగే అధికారిక గుర్తింపు కార్డులు తదితర వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఓటు హక్కును నూరు శాతం వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పాటును అందించాలన్నారు.జిల్లాలోని 5 మున్సిపాలిటీలలో 141 వార్డులలో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. పోలింగ్ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు 446 పోలింగ్ అధికారులు, 446 ఏపీఓ, 1340 ఓపిఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సజావు నిర్వహణకు 51 మంది జోనల్ అధికారులు, 46 మంది రూట్ అధికారులు నియమించామన్నారు. స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు 10 ఎస్ఎస్ టీ, 15 ఎఫ్ ఎస్ టీ, 7 వీవీటి, ఏటి 7బృందాలు ఏర్పాటు చేశామన్నారు. పోటీదారుల వ్యయ నియంత్రణకు 5 గురు ఏఇఓ లు, వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. 55 మంది మైక్రో అబ్జర్వార్లను నియమించినట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు, తిరిగి పోలింగ్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూమ్ కు తరలింపుకు 46 బస్సులను సిద్ధం చేసినట్లు, పోలీస్ ఎస్కార్టుతో బందోబస్తుకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లు జనరల్ అబ్జర్వర్ పాండదాస్ తో కలిసి ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీ లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, కౌంటింగ్ సెంటర్ ను పరిశీలించారు.వీరి వెంట ఆర్డీఓ వేణుమాధవ్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దయన్న పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన గ్రానైట్ మార్కర్స్ యూనియన్ నాయకులు ..




ఆత్మీయ పెద్దలు రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇంచార్జ్ మాకు ఆత్మీయ వ్యక్తి మంచి వ్యక్తి మా యూనియన్ పరంగా ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అన్న దృష్టికి తీసుకెళ్తే పనిచేసే గొప్ప మనసున్న వ్యక్తి తుంబురు దయాకర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ తరపు నుంచి ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో పలు అనాథ ఆశ్రమంలో బియ్యం దుప్పట్లో పండ్లు బిర్యానీ ప్యాకెట్లు పంచటం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సలహాదారులు నరేంద్ర మరో సలహాదారులు వెంపటి వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్ పాషా మరో వైస్ ప్రెసిడెంట్ భద్రం మరో వైస్ ప్రెసిడెంట్ గిరి సెక్రటరీ జానీ ట్రెజరర్ సైదులు రామ్మూర్తి జాయింట్ సెక్రెటరీ నరసింహారావు హనుమంతు ఈసీ మెంబర్స్ దిలీప్ వడ్లకొండ శీను శ్రీకాంత్ ఫయాజ్ వెంకటేష్ అలిమ్ అంజి గ్రూప్ మిగతా సభ్యులు నవీన్ అన్వర్ పాషా రమేష్ మూర్తి పాల్గొనడం జరిగినది

# బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

**బాలికల విద్యను ప్రోత్సహిద్దాం**
**ప్రచార సదస్సులో మాట్లాడుతున్న సర్పంచులు**
**ఇటికాల శ్రీనివాస్, అనుములపూరి నాగయ్య, సంకరమర్ది నిరంజన్ రెడ్డి,**



బాల్య వివాహాలను నిర్మూలించి బాలికల విద్యను ప్రోత్సహించాలని గ్రామ సర్పంచులు ఇటికాల శ్రీనివాస్ అనుములపూరి నాగయ్య, సంకరమర్ది నిరంజన్ రెడ్డి, అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెన్ పహాడ్,మాచారం, అనంతారం, అనాజిపురం, దోస పహాడ్, నాగుల పహాడ్, అన్నారం, అన్నారం బ్రిడ్జి, పొట్లపహాడ్, సింగారెడ్డి పాలెం గ్రామాలలో జస్టిస్ చిల్డ్రన్, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో బాల్యవివాహాలు నిర్మూలనపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్లు మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మించడంలో భాగస్వాములు అవుతావని, మా గ్రామాలలో బాల్య వివాలు జరగకుండా చూస్తామని చూస్తామని వారనన్నారు ఈ సందర్భంగా ఎయిడ్ ఎన్జీవో మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వగ్గు సోమన్న మాట్లాడుతూ 2006 బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు లోపు ఎవరైనా పెళ్లిళ్లు చేస్తే చట్ట ప్రకారం నేరం పెళ్లిళ్లు ప్రోత్సహించిన వారికి, పాల్గొన్న వారికి లక్ష రూపాయలు జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విద్యాధర్, జానీ, సందీప్, భవాని, శ్రవణ్, నాగేశ్వరరావు, మాజీ ఆర్మీ సైనికుడు ఏపూరి నగేష్, ఎయిడ్ సి ఎస్ ఎం అలేందర్, గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భూ బాధితులకు పరిహారం చెక్కు అందజేత,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధిఫిబ్రవరి 10, 2026: మంచిర్యాల



జిల్లాలోని క్యాతనపల్లి మీదుగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన బాధితులకు పరిహారం అందించడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో మంచిర్యాల, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తో చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ క్యాతనపల్లి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన 19 మందికి చెందిన 1 కోటి 32 లక్షలు 70 వేల 382 రూపాయల చెక్కును వెంకటస్వామి, రజిత లకు అందించడం జరిగిందని తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా, ఒంగోలులో

**ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమి పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం.**

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 10 బ్యూరో చీఫ్



ఎన్సీపీ పార్టీ,, ఎన్డీఏ మహాకూటమి పార్టీ కార్యాలయం బుధవారం
తేదీ: 11 ఫిబ్రవరి 2026 ఉదయం 11:00 గంటలకు ఒంగోలు పట్టణంలో పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం జరుగుతోందని ఎన్సిపి పార్టీతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మద్దిశెట్టి. సామేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.
ఎన్డీఏ కూటమి పార్టీ లనాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మద్దిశెట్టి.సామేలు తెలిపారు.

# “ జీతం మూరెడు భారం భారం బారెడు...?

**హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డుల 'వెట్టిచాకిరీ..!!**
**విధి నిర్వహణ సెక్యూరిటీ.. పనులేమో శానిటైజేషన్..!**
**రక్షణ ఇచ్చే చేతులతో శానిటైజేషన్ పనులా....?**




రోగులకు భద్రత కల్పించాల్సిన సెక్యూరిటీ గార్డుల జీవితాలు నేడూ అభద్రతలో కూరుకుపోయాయి. హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న 12 మంది సెక్యూరిటీ సిబ్బంది పరిస్థితి ప్రస్తుతం వర్ణనాతీతంగా మారింది. 'కాయకల్ప' కార్యక్రమం పేరుతో అధికారులు వీరిని నిలువునా వేధిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**విధి నిర్వహణ సెక్యూరిటీ.. పనులేమో శానిటైజేషన్..!**

నిజానికి ఈ సిబ్బంది విధి నిర్వహణ సమయం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే. కానీ గత మూడు రోజులుగా వీరిని ఇంటికి వెళ్లనివ్వకుండా అదనపు గంటలు పనిచేయించుకుంటున్నారని సమాచారం. కేవలం సమయం పెంచడమే కాకుండా, తమ సంబంధం లేని పనులను కూడా వీరిపై రుద్దుతున్నారు. పారిశుధ్య కార్మికులు చేయాల్సిన శుభ్రత పనులను సెక్యూరిటీ గార్డులతో చేయిస్తున్నారు. స్ట్రెచర్లను మోయడం, రోగులను షిఫ్ట్ చేయడం వంటి పనులతో వారు తీవ్ర శారీరక అలసటకు గురవుతున్నారు.

**తక్కువ జీతం.. ఎక్కువ భారం..!**

ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ రోజుల్లో, పీఎఫ్ కటింగ్‌లు పోగా వస్తున్న రూ. 11,000 అరకొర జీతంతో కుటుంబాన్ని పోషించడమే భారంగా మారింది. “మాకూ ప్రాణం ఉంది.. డ్యూటీ ముగిసినా ఇంటికి వెళ్లనివ్వకుండా, మా పని కాని పనులను బలవంతంగా చేయిస్తుంటే ఎవరికి చెప్పుకోవాలి?” అని ఆ కార్మికులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఎదురుతిరిగితే ఉద్యోగం పోతుందనే భయం వారిని మౌనంగా రోదించేలా చేస్తోంది.

**అధికారులు స్పందించేనా...?**

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, సెక్యూరిటీ సిబ్బందిని వెట్టిచాకిరీ చేయిస్తున్న తీరుపై స్థానికంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రికి మంచి గుర్తింపు తెచ్చే 'కాయకల్ప' కార్యక్రమం, సెక్యూరిటీ గార్డ్స్ పాలిట శాపంగా మారడం గమనార్హం.

## హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో పిల్లి శోభ నాగేశ్వరరావు కమలం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని ప్రార్ధన

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 11 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం



హుజూర్నగర్ రెండో వార్డ్ లోని పెళ్లి శోభ నాగేశ్వరరావు రెండో వార్డ్ లోని వార్డు సమస్యలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే బాధ్యత తనదన్నారు బిజెపి పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు పెన్షన్లు మంజూరు చేయటం డ్రైనేజీ సిసి రోడ్లు సమస్యలను పరిష్కరించాలని అని అన్నారు ఈ సందర్భంగా రెండో వార్డు ప్రజలు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జక్కుల వినోద్ పందిళ్ళపల్లి మురళీకృష్ణ గొల్ల గోపు నాగరాజు బొల్లు వీర కుమారి గడ్డం ఉమా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అసాంఘిక కార్యక్రమాలకు


**ప్రధాన కేంద్రం సూర్యాపేటలోని పాత మిర్చి యార్డు స్థలం**



సూర్యాపేట జిల్లా హెడ్ క్వార్టర్ లోని పాత మిర్చి యార్డు స్థలం గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో సూర్యాపేట నియోజకవర్గ కేంద్రం చుట్టుపక్కల గ్రామాల నుండి, జిల్లా కేంద్రం నుండి ఎక్కడెక్కడినుండో రకరకాల వారు ఇక్కడికి వస్తారని మలమూత్రాల విసర్జనకు ఈ స్థలం కేంద్రంగా మారిందని పశువులకు,పందులకు, కుక్కలకు, ఇదే స్థలం దొరికిందని పగలంతా సెటిల్మెంట్లకు,టైం పాస్ సిటింగ్లకు,మద్యం సిట్టింగులకు వాడబడుతున్న ఈ స్థలం రాత్రివేళ అసాంఘిక కార్యక్రమాలు సైతం జరుగుతున్నాయని అక్కడి వాతావరణ పరిస్థితులు గమనిస్తే తెలుస్తుందని విశేషం ఏమిటంటే ఇదే స్థలానికి అనుకొని సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కూడా ఉంటుందని అయినా ఇంత దౌర్భాగ్యంగా ఈ స్థలం ఇలా తెలిసి తెలిసి ఎటువంటి చర్యలు తీసుకోకుండా కంపు కంపుగా అష్ట దరిద్రంగా వదిలేయడం విచారకరం సోచనీయమని సంబంధిత అధికారులు వెంటనే పట్టించుకోని ఈ స్థలాన్ని వెంటనే శుభ్రపరచి ఇందులోకి ఎవరు వెళ్లకుండా తగిన రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# అందుకే ఆ పని చేయలేకపోతున్నా!

ఎంత ఎత్తుకు ఎగురుతామనేది కాదు.. ఎంత దూరం వెళ్తున్నాం.. ఎంత కాలం ముందుకు సాగుతున్నామనేదే ముఖ్యమని అంటోంది బాలీవుడ్ కథానాయిక అలియా భట్. వైవిధ్యమైన పాత్రలతో అలరించే ఈమె సందడి తెరపై



కనిపించక ఏడాది కావొస్తుంది. ఇప్పుడా లోటును భర్తీ చేయడానికి ఈ సంవత్సరం వరుస సినిమాలతో మురిపించడానికి సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం 'ఆల్ఫా' చిత్రీకరణలో ఉన్న అలియా.. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొని తన వ్యక్తిగత జీవితం, కెరీర్ గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది.

"ఈ వృత్తిలో ప్రతి ఒక్కరికీ సామాజిక మాధ్యమాల వల్ల ఒత్తిడి ఉంటుందనేది తెలిసిందే. నాకూ ఒక్కోసారి నిద్రలేవగానే ఈ సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనిపిస్తుంది. కేవలం నటనపై దృష్టి పెట్టి ఒక నటిగా మాత్రమే ఉండాలని అనుకుంటా. నిరంతరం ఏదో ఒక చర్చలో పాల్గొనడం నాకు నచ్చదు. కానీ కెరీర్ ప్రారంభం నుంచి నన్ను ప్రోత్సహించిన ఎంతో మంది అభిమానులతో నాకున్న సంబంధాలు తెగిపోతాయి. అందుకే ఆ పని చేయలేకపోతున్నా. ప్రజల దృష్టిలో ఉండటమనేది నా వృత్తిలో భాగమైపోయింది. కానీ తల్లి అయిన తర్వాత నేను పంచుకోవడానికి సిద్ధంగా ఉన్న విషయాల పట్ల కొన్ని పరిమితులు విధించుకున్నా. ఎందుకంటే ఇప్పుడు నా వ్యక్తిగత జీవితం చాలా పర్సనల్ అయిపోయింది".

### అవి తప్పుదోవ పట్టిస్తాయి

"నా వివాహ జీవితం గురించి ఎన్నో విధాలుగా మాట్లాడుకుంటారు ప్రేక్షకులు. మా పెళ్లికి సంబంధించిన మీమ్స్, విమర్శల్ని చూసి నేను, నా భర్త రణ్‌బీర్ నవ్వుకుంటాం. కానీ చాలా సార్లు వాటిని చూడము. అవన్నీ మా దాకా చేరవు. ఎందుకంటే అవి నిజం కాదు. సోషల్ మీడియా ద్వారా మా జీవితంలోని కొన్ని క్షణాల్ని మాత్రమే చూస్తారు. వాటిని సందర్భం లేకుండా చూసినప్పుడు అవి తప్పుదోవ పట్టించే అవకాశం ఉంటుంది. మా జీవితంలోకి చింత అనే మాటే రాదు. మీరు యాభై మంది ఉన్న గదిలో ఉంటే.. కేవలం నలుగురు మాత్రమే మిమ్మల్ని పట్టించుకుంటారు. మీ గురించి మాట్లాడుకుంటారు. కానీ వాళ్లు అనే మాటలు మీరు వినలేరు. దాని వల్ల మీ కుటుంబ సంబంధాలు ఏమైనా దెబ్బతింటున్నాయా? కలల్ని నిజం చేసుకోలేకపోతున్నారా? రోజూ కృతజ్ఞతా భావంతో నిద్రపోలేకపోతున్నారా? ఈ ప్రశ్నలకు నూటికి నూరు శాతం కాదనే సమాధానమే చెప్తా".

### నిర్మాణం ఎన్నో నేర్పింది

"'డార్లింగ్స్' సినిమాతో నిర్మాతగా తొలి అడుగు వేసిన నాకు.. చిత్ర నిర్మాణం ఎన్నో విషయాలను నేర్పింది. నా పాత్రను మాత్రమే కాకుండా స్క్రిప్ట్‌ను మొత్తం చూడటం, ప్రతి పాత్ర నుంచి సినిమాను ఊహించడం.. ఇలా సినిమాను చూసే విధానమే మారిపోయింది. ఒకరోజు షూటింగ్‌ను పూర్తి చేయడం ఎంత కష్టమో అర్థమయ్యింది. నిర్మాతల పట్ల గౌరవం పెరిగింది. సెట్‌లో నటీనటులు సౌకర్యవంతంగా ఉండటానికి నిర్మాతలు తెరవెనుక ఎలా కష్టపడుతున్నారో అనుభవపూర్వకంగా తెలుసుకున్నా".

### ఆయనే ఉదాహరణ



"కెరీర్‌లో మీరు ఒకటి, రెండు సార్లు విజయం సాధిస్తేనే సరిపోదు. నిరంతరం స్థిరంగా ఉంటూ విజయం సాధించాలి. అగ్రహీరో అమితాబ్ బచ్చన్‌నే ఉదాహరణగా తీసుకుందాం. ఆయన రాత్రికి రాత్రే స్టార్ కాలేదు. సంవత్సరాలుగా నిలకడగా ఉండటం వల్లే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నారు. నా భవిష్యత్తు గురించి ఒక్క విషయం కచ్చితంగా చెప్పగలను. నేను తప్పకుండా సినిమా సెట్‌లో ఉండాలి. ఎందుకంటే నేను నటించకుండా ఉండలేను. నటనతో పాటు నా సొంత నిర్మాణ సంస్థ కూడా నా భవిష్యత్తే. అన్ని విషయాలపై పట్టు సాధించి.. పదేళ్ల తర్వాత నేను అందరూ ఇష్టపడే సినిమాలు తీస్తానని ఆశిస్తున్నా".



# షేర్ ఆయా...!

ఈ వేసవిలోనే విడుదలయ్యేందుకు సిద్ధమవుతున్న చిత్రాల్లో 'ది ప్యారడైజ్' ఒకటి. ప్రస్తుతం పరిచయ గీతం చిత్రీకరణ జరుగుతోంది. ఆయా షేర్... అంటూ సాగే ఈ పాటని నానితోపాటు, వందలామంది డ్యాన్సర్ల నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు. నాని కథానాయకుడిగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. ఎస్.ఎల్.వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. విజయవంతమైన 'దసరా' తర్వాత అదే కలయికలో రూపొందుతున్న చిత్రమిది. మోహన్‌బాబు ముఖ్యభూమిక పోషిస్తున్నారు. హైదరాబాద్‌లో తీర్చిదిద్దిన ప్రత్యేకమైన సెట్‌లో ప్రస్తుతం పాటని తెరకెక్కిస్తున్నారు. అనిరుధ్ స్వరపరిచిన ఈ పాటని, సుధన్ నృత్య దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రంలో నాని కనిపించే విధానం ఎంతో ప్రత్యేకంగా ఉంటుందని, పరిచయ గీతం సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్రవర్గాలు తెలిపాయి. రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: సీహెచ్ సాయి, కూర్పు: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్: అవినాష్ కొల్లా.

# చిత్రీకరణ మొదలు కాకుండానే తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు!



ప్రభాస్ చిత్రం 'స్పిరిట్' సినిమాకి సంబంధించి తనపై నెట్టింట వస్తున్న వార్తలపై నటుడు ప్రకాశ్‌రాజ్ స్పందించారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో ఏర్పడ్డ సృజనాత్మక విభేదాల వల్ల ఆయన ఈ చిత్రం నుంచి తప్పుకున్నట్లు గత రెండు రోజులుగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రకాశ్‌రాజ్ సోమవారం సామాజిక మాధ్యమాల వేదికగా స్పష్టత ఇచ్చారు. "స్పిరిట్' చిత్రంపై విషపూరితంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న వాళ్లందరికీ ఒక్కటే చెబుతున్నా. ఈ సినిమాలో నా పాత్రకు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణను మేమింకా ప్రారంభించలేదు. కానీ, వాట్సప్ ఫ్యాక్టరీలో ఊహాజనిత కథల్ని అల్లేస్తున్నారు. జీవితంలో బాధ్యతగా మాట్లాడండి" అంటూ తప్పుడు వార్తలు సృష్టిస్తున్న వారికి నవ్వుతూనే చురకలు అంటించారు. ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం పవర్‌ఫుల్ పోలీసు యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రకాశ్‌రాజ్‌తో పాటు వివేక్ ఒబెరాయ్, కాంచన తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ప్రేమ శాపమా..?

**బాలీవుడ్ కథానాయకుడు షాహిద్ కపూర్, త్రిప్తి దిమ్రీ జంటగా తెరకెక్కిన చిత్రం 'ఓ'రోమియో'. విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 13న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే యాక్షన్ అవతారంలో షాహిద్‌ని పరిచయం చేసిన చిత్రబృందం.. సోమవారం ఈ సినిమాలో త్రిప్తి ఫస్ట్ లుక్‌ని పంచుకుంది. 'ప్రేమ అనేది.. అఫ్సాన్‌ని పట్టుకున్న ఓ శాపం' అనే వ్యాఖ్యతో పోస్టర్‌ని ఇన్‌స్టా వేదికగా ఆవిష్కరించింది. థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో త్రిప్తి అఫ్సాన్ అనే పాత్రలో ప్రేక్షకుల్ని అలరించనుంది. విక్రాంత్ మాస్సే, తమన్నా, దిశా పటానీ, నానా పటేకర్, అవినాశ్ తివారీ తదితరులు ఈ సినిమాలో కీలకపాత్రలు పోషిస్తున్నారు.**





# 'వారణాసి'లో ప్రియాంక.. నిక్ జోనస్ రియాక్షనిదే..

ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా నటిస్తోన్న చిత్రం 'వారణాసి' ఇందులో ప్రియాంక చోప్రా.. మందాకిని అనే ప్రధాన పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రియాంక ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై ఆమె భర్త నిక్ జోనస్ మొదటిసారి స్పందించారు. ఈ సినిమా గురించి ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తావించారు.

"తను 14 నెలల నుంచి ఓ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉంది. 'ఆర్ఆర్ఆర్' లాంటి గొప్ప చిత్రాన్ని రూపొందించిన రాజమౌళి దీన్ని రూపొందిస్తున్నారు. ఆయన నుంచి వస్తోన్న మరో భారీ చిత్రమిది. అద్భుతంగా ఉండనుంది" అని చెప్పారు. ఈ సందర్భంగా నిక్ భారతీయ చిత్రాల గురించి మాట్లాడారు. తనకు ఇండియన్ సినిమాలు అంటే ఎంతో ఇష్టమన్నారు. గొప్ప చిత్రాలు ఉన్నాయని కొనియాడారు. భారతీయ సంగీతమన్నా అభిమానమన్నారు. భారత్‌లో ఉమ్మడి కుటుంబవ్యవస్థ ఉందని అది తనకు చాలా ఇష్టమన్నారు. ఏదైనా వేడుక జరిగినప్పుడు అందరూ కలిసి సరదాగా ఉంటారని తెలిపారు. 'వారణాసి' విషయానికొస్తే.. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ మూవీ 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది.

# అర్జిత్ సింగ్‌ను కలవడానికి కారణమిదే: ఆమిర్ ఖాన్



ఇటీవల రిటైర్మెంట్ ప్రకటించిన ప్రముఖ సింగర్ అర్జిత్ సింగ్‌ను బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ కలవడం చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. రిటైర్మెంట్ గురించి మాట్లాడడానికే వెళ్లారని.. ఆ నిర్ణయం వెనక కారణం తెలుసుకోవడానికి వెళ్లి ఉంటారని అందరూ అనుకున్నారు. తాజాగా దీనిపై ఆమిర్ క్లారిటీ ఇచ్చారు. తన సినిమా కోసం వెళ్లినట్లు చెప్పారు."సినిమాలకు పాడడం మానేయవద్దు అని కాని, తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోమని చెప్పడానికి కాని నేను వెళ్లలేదు. దాన్ని పరిశీలించుకోమని మాత్రం అడిగాను. అయితే నా ప్రయత్నాలేవీ ఫలించలేదు. అతడు బలంగా నిర్ణయం తీసుకున్నాడు. 'ఏక్ దిన్' పాటల గురించి చర్చించాను. నాకోసం పాడమని అడిగాను. మా అబ్బాయి జునైద్ అంటే అర్జిత్‌కు ఇష్టం. తన కోసం పాడటానికి అంగీకరించారు. ఆయన రిటైర్మెంట్ ప్రకటించడానికి ముందే ఈ చిత్రానికి సైన్ చేశారు. అందుకే దాన్ని పూర్తి చేస్తానని మాట ఇచ్చారు. ఇందులో ఐదు పాటలు ఉన్నాయి. అన్నీ ఆయనే పాడనున్నారు" అని ఆమిర్ తెలిపారు.అర్జిత్ సింగ్ ఇటీవల ప్లేబ్యాక్ సింగింగ్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్లేబ్యాక్ సింగర్‌గా ఇకపై కొత్త ప్రాజెక్టులు అంగీకరించనని వెల్లడించారు. దీనివెనక ఎన్నో కారణాలు ఉన్నాయని తెలిపారు. ఎప్పటినుంచో ఈ నిర్ణయం తీసుకుందాం అనుకున్నట్లు వెల్లడించారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131